Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం


Follow

పేజీలు 10

మంగళవారం, అక్టోబరు 28, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## డిజిటల్ అరెస్ట్‌పై సుప్రీం సీరియస్



న్యూఢిల్లీ, అక్టోబరు 27, (వాయిస్ టుడే ) : దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. పోలీసులు, న్యాయాధికారులమంటూ నకిలీ కోర్టు పత్రాలతో పౌరులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న మోసాలపై దాఖలైన కేసును సుమోటోగా విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం, సోమవారం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు

(మిగతా 2వ పేజీలో)

# కొత్త సీజేఐగా సూర్యకాంత్



న్యూఢిల్లీ, అక్టోబరు 27, (వాయిస్ టుడే)

భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ పేరు ఖరారైంది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్. గవాయ్.. తన వారసుడిగా జస్టిస్ సూర్యకాంత్ పేరును కేంద్ర ప్రభుత్వానికి సోమవారం సిఫారసు చేశారు. దీంతో దేశ 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి మార్గం సుగమమైంది.జస్టిస్ గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సీజేఐ పేరును సూచించాలని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ కోరిన మీదట జస్టిస్ గవాయ్ ఈ సిఫారసు చేశారు. సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సూర్యకాంత్.. నవంబర్ 24న నూతన సీజేఐగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆయన 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేసేంత వరకు, అంటే సుమారు 14 నెలల పాటు ఈ అత్యున్నత పదవిలో కొనసాగుతారు.2025 మే నెలలో జస్టిస్ గవాయ్ 52వ సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. సంప్రదాయం ప్రకారం, సీజేఐ పదవీ విరమణకు నెల రోజుల ముందు న్యాయ మంత్రిత్వ శాఖ తదుపరి వారసుడి పేరును సిఫారసు చేయాలని కోరుతుంది. మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్ (ఎంఓపీ) ప్రకారం, సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిని సీజేఐగా నియమిస్తారు.జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్‌లోని ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీ నుంచి 1981లో డిగ్రీ, రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి 1984లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. అదే ఏడాది హిసార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా తన ప్రాక్టీసును ప్రారంభించారు. 1985లో చండీగఢ్‌కు మారి పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2000 జులై 7న హర్యానా రాష్ట్రానికి అత్యంత పిన్న వయస్కుడైన అడ్వొకేట్ జనరల్‌గా రికార్డు సృష్టించారు.2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టుకు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత 2018 అక్టోబర్ 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. జస్టిస్ గవాయ్ సిఫారసుతో కేంద్ర ప్రభుత్వం త్వరలోనే జస్టిస్ సూర్యకాంత్ నియామకంపై అధికారిక నోటిఫికేషన్ జారీ చేయనుంది.



# అతలాకుతలం చేస్తున్న తుఫాను

## చంద్రబాబుకు మోడీ ఫోన్...అండగా ఉంటామని హామీ

విజయవాడ, అక్టోబరు 27, (వాయిస్‌టుడే) : ఊహించినట్లుగానే ఏపీలో పలు జిల్లాల్లో మొంథా తుపాన్ ప్రభావం చూపుతోంది. కోస్తా జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరుతో పాటు ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుపాను తీరం దగ్గరకు వచ్చే కొద్ది తీవ్ర ప్రభావం చూపుతోంది. గడిచిన 6 గంటల్లో గంటకు 18 కి.మీ వేగంతో మొంథా తుపాన్ కదులుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్

(మిగతా 2వ పేజీలో)

# ఫుల్ జోష్‌లో కేసీఆర్



హైదరాబాద్, అక్టోబరు 27, (వాయిస్ టుడే)

సార్ ఫుల్ జోష్‌లో కనిపిస్తున్నారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఫాంహౌస్‌కే పరిమితమైన గులాబీ బాస్ కేసీఆర్..జూబ్లీహిల్స్ బైపోల్‌పై పార్టీ నేతలతో సమీక్ష నిర్వహించారు. ఈ మీటింగ్‌కు పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు.. ముఖ్య నేతలంతా అటెండ్ అయ్యారు. ప్రతి ఒక్కరితో నవ్వుతూ మాట్లాడుతూ.. అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారట గులాబీ బాస్. అంతేకాదు రివ్యూ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడిన తీరు కూడా లీడర్లలో ఫుల్ కాన్ఫిడెన్స్ నింపిందట. ముందుగా కేసీఆర్ ఫుల్ యాక్టీవ్‌గా కనిపించడమే లీడర్లకు ఎక్కడా లేని సంతోషం నింపిందట.ఇక ప్రజా సమస్యలు, జూబ్లీహిల్స్‌లో ఉన్న పరిస్థితులపై కేసీఆర్ మాట్లాడిన మాటలు కూడా నేతలను అట్రాక్ట్ చేశాయట. ఫాంహౌస్‌లో ఉన్నప్పటికీ సార్ ప్రతీ అంశాన్ని నిశితంగా గమనిస్తున్నారని..వచ్చేసారి అధికారం మనదే అని కాన్ఫిడెన్స్‌తో ఉన్నారని లీడర్లు తెగ హ్యాపీ అయిపోయారట.ఈ క్రమంలోనే అనారోగ్యం నుంచి కేసీఆర్ పూర్తిగా కోలుకున్నట్లు చెబుతున్నారు బీఆర్ఎస్ ముఖ్యనేతలు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో నిర్వహించిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సన్నాహక సమావేశంలో గులాబీ బాస్ చాలా యాక్టీవ్‌గా కనిపించారని అంటున్నారు లీడర్లు. మీటింగ్‌కు వచ్చిన వారందరిని పేరు పేరునా పలకరించారట. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై ఆరా తీయడంతో పాటు తన దృష్టికి వచ్చిన అంశాలను కూడా ప్రస్తావించారట. చాలా రోజుల తర్వాత తమ అధినేత అంత యాక్డీవ్‌గా..అధికారంలో ఉన్నంత జోష్‌లో కనిపించడంతో బీఆర్ఎస్ నేతలు హ్యాపీ అయిపోతున్నారు.ఇక ఈ సమావేశంలో కేసీఆర్ మాట్లాడిన మాటలు, ఇచ్చిన భరోసా గులాబీ నేతల్లో నూతన ఉత్తేజం నిపిందట. రెండేళ్లు కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, ఇచ్చిన ఒక్క హామీని కూడా సరిగ్గా నెరవేర్చలేదని, జనానికి కాంగ్రెస్ సర్కార్‌పై నమ్మకం పోయిందని ఇంట్రెస్టింగ్

(మిగతా 2వ పేజీలో)

# యూసుఫ్ గూడా డివిజన్‌లో భారీ మెజారిటీ వచ్చేలా చూడాలి

హైదరాబాద్ : మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడా డివిజన్ కి సంబంధించి కాంగ్రెస్ పార్టీ నేతల కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకయ్య, కసిరెడ్డి నారాయణ రెడ్డి , బత్తుల లక్ష్మా రెడ్డి, జయవీర్ రెడ్డి , బెల్లయ్య నాయక్ ,శివసేన రెడ్డి , గిరిధర్ రెడ్డి,గుత్తా అమిత్‌రెడ్డి,ఎగ్గే మల్లేశం ,లక్ష్మణ్ యాదవ్, ఝాన్సీ రెడ్డి , కుస్రు పాషా ,సంజయ్ గౌడ్ , డివిజన్ ప్రెసిడెంట్ ఫిరోజ్ ఖాన్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారాన్ని మరింత వేగవంతం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో తో మరింత జోష్ నింపేలా కార్యాచరణ రూపొందించారు. మంత్రి మాట్లాడుతూ యూసుఫ్ గూడా డివిజన్ లోని ప్రతి కాలని లో డోర్ టూ డోర్ ప్రచారం చేస్తూ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలని ,లోకల్ క్యాడర్ లో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుస్తుంది అని మరింత ఉత్సాహం నింపాలి. ప్రతి 100 ఓట్లకు ఒక ఇంచార్జి ను ఏర్పాటు చేసుకొని పోలింగ్ రోజు ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటు వేసేలా చూడాలని అన్నారు. పోలింగ్ శాతాన్ని పెంచేలా ప్రజల్లో అవగాహన కల్పించాలి. యూసుఫ్ గూడా డివిజన్ లో భారీ మెజారిటీ వచ్చేలా చూడాలని అన్నారు. .



# పాకిస్తాన్, ఆఫ్గన్,... మధ్యలో ట్రంప్



న్యూయార్క్, అక్టోబరు 27 పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఉగ్రవాద నిరోధక చర్యల విషయంలో తాలిబన్ల వైఖరి 'అహేతుకంగా, వాస్తవాలకు దూరంగా' ఉందని పాకిస్థాన్ తీవ్ర ఆరోపణలు చేయడంతో చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడింది. ఈ మేరకు పాకిస్థాన్ మీడియా కథనాలు వెల్లడించాయి.ఈ నెల 16న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత, దోహాలో తొలి విడత చర్చలు జరిగాయి. తాజాగా శనివారం ఇస్తాంబుల్‌లో జరిగిన రెండో విడత చర్చలు విఫలమయ్యాయి. సీమాంతర ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు తాము 'స్పష్టమైన, ఆధారాలతో కూడిన పరిష్కారాలను' తాలిబన్ల ముందు ఉంచామని పాకిస్థాన్

(మిగతా 2వ పేజీలో)




# మహిళ అధికారులను ఇంటికి పిలిపించుకుని అవమానిస్తారా?

రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి

రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే పట్టింపు లేదా?

పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు?

యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపండి

రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్

"సర్దార్ 150 యూనిటీ మార్చ్" పోస్టర్ ను విడుదల చేసిన కేంద్ర మంత్రి

వాయిస్ టుడే

మంగళవారం, అక్టోబరు 28, 2025

# మహిళ అధికారులను ఇంటికి పిలిపించుకుని అవమానిస్తారా?

**రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి**

**రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే పట్టింపు లేదా?**

**పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు?**

**యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కు పాదం మోపండి**

**రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**"సర్దార్ 150 యూనిటీ మార్చ్" పోస్టర్ ను విడుదల చేసిన కేంద్ర మంత్రి**





కరీంనగర్, అక్టోబర్ 27(వాయిస్ టుడే): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర కేబినెట్ లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకుని ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణ జరిపి నివేదిక తెప్పించుకోవాలని కోరారు. అలాంటి మంత్రులను కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎంఐఎంకు చెందిన రౌడీషీటర్లు పోలీసులను చంపినా, హత్యాయత్నం చేసే స్థాయికి పెట్రేగి పోతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోందన్నారు. జూబ్లిహిల్స్ లో ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం కాళ్లు పట్టుకునే స్థాయికి కాంగ్రెస్ పార్టీ దిగజారిపోయిందని విమర్శించారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోకి రావాలంటే యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు.సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్న నేపత్యంలో కరీంనగర్ లోని మేరా యువ భారత్ కార్యాలయంలో మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ ఐక్యత కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయిపటేల్ జన్మించి ఈనెల 31 నాటికి 150 ఏళ్లు. సర్దార్ వల్లభాయి పటేల్ ఆనాడు దేశంలోని 560 సంస్థానాలను ఒక్క జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేశారు.భారత్ తోనే కాదు.తెలంగాణతోనూ ఉన్న అనుబంధం గురించి ఈ తరానికి తెలియజేయాల్సిన అవసరం కూడా ఉంది. పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు. తెలంగాణను పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని ఆనాడు నిజాం రాజు కుట్రలు చేసిండు. ఒకవేళ తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా మారేది.ఇది ఆనాడే గ్రహించిన పటేల్ తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు. అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా,ఆయన సిద్దాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు "సర్దార్ 150 ఐక్యతా మార్చ్" పేరిట అనేక కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించింది.ప్రతి జిల్లాలో విద్యార్థులను,యువతతో కలిసి పాదయాత్రలు చేయాలని సంకల్పించింది.సర్దార్ పటేల్ జన్మస్థలమైన కరంసాద్ నుండి స్టాచ్యూ ఆఫ్ యూనిటీ (కేవాడియా) వరకు మొత్తం 152 కి.మీ.ల మేరకు జాతీయ పాదయాత్ర (నవంబర్ 26 నుండి డిసెంబర్ 6 వరకు) నిర్వహిస్తారు. ప్రధానమంత్రి మోదీ ఒకరోజు జాతీయ పాదయాత్రలో పాల్గొంటారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజవర్గ పరిధిలో "సర్దార్ 150 ఐక్యతా మార్చ్" పేరిట జరిగే పాదయాత్రలో నేనూ పాల్గొంటాను. సర్దార్ పటేల్ ఈ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి యువతలో ఐక్యతా స్ఫూర్తిని నింపాలని మీడియాను,సోషల్ మీడియా వారియర్స్ ను కోరుతున్నా.రాష్ట్ర కేబినెట్ లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను రాత్రి పూట ఇండ్లకు, ఆఫీసులకు పిలిపించుకుని వేధిస్తున్నరని ఆరోపణలు వస్తున్నాయి. పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. కష్టపడి చదువుకుని ఉద్యోగాల్లో చేరి విధులు నిర్వహిస్తున్న మహిళలను గౌరవించాల్సింది పోయి అవమానించేలా వ్యవహరించడం సరికాదు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విచారణ జరిపించి నివేదిక తెప్పించుకోవాలి.బాధ్యులైన మంత్రులను బర్త్ రఫ్ చేయాలి.

ఇప్పటికే కాంగ్రెస్ పాలన అంటేనే మహిళలు అసహ్యించుకునే పరిస్థితి ఉంది. అవినీతి,అరాచకాలు జరుగుతున్నాయి.ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారు.ముఖ్యంగా మహిళలకు ప్రతినెలా రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మోసం చేశారు. వీటికి తోడు శాంతి భద్రతలు అదుపు తప్పుతున్నాయి. సాక్షాత్తు పోలీసులపై దాడులు చేస్తున్నరు. మొన్న నిజామాబాద్ లో మజ్లిస్ రౌడీషీటర్ కానిస్టేబుల్ ను చంపేశారు. నిన్న హైదరాబాద్ నడిబొడ్డున డీసీపీ చైతన్య, కానిస్టేబుల్ పై ఎంఐఎం రౌడీషీటర్ దాడి చేసి హత్యాయత్నం చేసినా దిక్కు లేదు. గోరక్షులపై కాల్పులు జరిపి చంపేందుకు యత్నిస్తున్నారు. మేం బాధితులకు అండగా వెళ్లి పోలీసులను పరామర్శిస్తే... మజ్లిస్ నేతలు మాత్రం రౌడీషీటర్లను పరామర్శిస్తూ వారికి కొమ్ము కాస్తున్నారు. ఎంఐఎం ఓట్ల కోసం జూబ్లీహిల్స్ లో గెలవడానికి ఆ పార్టీ కాళ్లు మొక్కుతున్నరు. ఆనాడు బీఆర్ఎస్ కూడా ఎన్నికల్లో గెలిచేందుకు కాళ్లు మొక్కిన దుస్థితి. ఈ రెండు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడల్లా ఎంఐఎంను పెంచి పోషిస్తున్నాయే శాంతి భద్రతలు పట్టడం లేదు. అందుకే ఆ పార్టీ ల కోసం ఒవైసీ బీహార్ ను వదిలి జూబ్లిహిల్స్ లో తిష్టవేసి ముస్లిం ఓట్ల కోసం ప్రచారం చేస్తున్నారు.ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయం మానుకోవాలి. డీసీపీ చైతన్యపై హత్యాయత్నం చేసిన రౌడీషీటర్ పై కఠినాతి కఠినంగా చర్యలు తీసుకోవాలి.యూపీ ప్రభుత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలి. అక్కడ రౌడీషీటర్లకు బెయిల్ వచ్చినా బయటకు రాకుండా జైల్లోనే ఉండే పరిస్థితి. అట్లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటే తప్ప రౌడీషీటర్లను కంట్రోల్ చేయాలి. దురద్రుష్టం ఏమిటంటే రాష్ట్ర ముఖ్యమంత్రే నక్సలిజం నా ఫిలాసఫీ అంటారు. ఒవైసీ మంచోడని అంటారు. అక్బరుద్దీన్ ఒవైసీ కొడంగల్ లో పోటీ చేస్తే గెలిపిస్తానని అంటారు. హైదరాబాద్ నడిబొడ్డున డీసీపీపై హత్యాయత్నం జరిగినా పట్టించుకోరు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎంఐఎం వద్ద మోకరిల్లుతున్నరు.ఇది సరికాదు.శాంతిభద్రతలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా అన్నారు.

# ప్రజా అవసరాల కోసం..మోటకొండూర్ మండలంలో 10 కోట్ల వయ్యంతో ప్రభుత్వ ఆఫీసులకు శంకుస్థాపనలు

**రోడ్లు,భవనాలు**

**సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలో 10 కోట్ల రూపాయలు వయ్యంతో తహసీల్దార్, యం పి డి ఓ, పోలీస్ భవనాలకు రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. సోమవారం మోటకొండూర్ మండలంలో వివిధ పనులకు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మోటకొండూర్ మండలంలో నూతన భవనాల శంకుస్థాపనలే కాకుండా దాదాపు 250 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లు కూడా మంజూరు చేయడం జరిగిందని టెండర్లకు కూడా పిలవడం జరిగింది. మోటకొండూర్ మండలానికి వివిధ గ్రామాల నుండి డబుల్ రోడ్లు మంజూరు చేయడం జరిగింది. కొలనుపాక బ్రిడ్జి పనులు కూడా మొదలు అయ్యాయన్నారు. చెరువులు నింపేందుకు కాంట్రాక్టర్లు మధ్యలో వదిలి పెట్టి పోతే ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య మిషన్ లు పెట్టించి 90 చెరువులు నింపి రైతులకు సాగు నీరు అందించిన ఘనత బీర్ల ఐలయ్య అని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి నల్ల వచ్చే విధంగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రజాపాలనలో బాగంగా ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ ఒక పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. ప్రతి లబ్ధిదారునికి 5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక 10 లక్షలకు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలందరూ కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కొన్ని గ్రామాల్లో గూడాలు ఉంటాయి అక్కడ డీలర్లు ఉండరు కాబట్టి సిబ్బంది ద్వారా వాళ్ళకి సన్న బియ్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉచిత బస్సు సౌకర్యం, పి. ఏ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాలు, పెట్రోల్ బంకులు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆలేరు నియోజక వర్గం అభివృద్ధిలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు.భువనగిరి పార్లమెంటు సభ్యులు ఎం. పి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...గత 10 సంవత్సరాలుగా కొత్త జిల్లాల కొత్త మండలాలు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కానీ ప్రజలకు మండలాల్లో ఏ సమస్య వచ్చిన అధికారులు ఉండి పరిష్కరించాలంటే భవనాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన పేద ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మోటకొండూరు మండలంలో తహసీల్దార్, ఎం. పి.డి. ఓ, నూతన భవనాలకు ఇవ్వాళ్ళ భూమి పూజ చేసుకోవడం జరిగింది. పత్తి కొనుగోలులో రైతులు ఇబ్బంది పడుతున్నరని గుర్తించి వెంటనే అధికారులతో జిల్లా అధికారులకు మంత్రి తగు సూచనలు, సలహాలు తెలియజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ వేకుప్ కాల్ లో బాగంగా పదవ తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్ళి విద్యపై ప్రత్యేక చొరవ చూపారన్నారు.ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ....60 ఏళ్ల పోరాటం తెలంగాణ కోసం నీళ్ళు, నియామకాలు, నిధులు, కొరకు రాష్ట్రాల విభజన చేయడం జరిగింది.గత ప్రభుత్వం 10 సంవత్సరం లో చేయని అభివృద్ధి ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరం లో చేశామన్నారు. గత ప్రభుత్వం కొత్త మండలాలు ఏర్పాటు చేసింది కానీ అధికారులు అక్కడ ఉండి పరిష్కరించడానికి భవనాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి గొప్ప ఆలోచన చేసి ప్రజా పాలన వచ్చిన తర్వాత 10 కోట్లతో ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ నూతన భవనాలకు శంకుస్థాపనలు చేపట్టడం జరిగింది. వచ్చే ఏడాది లోపు మోట కొండూరు మండలంలో మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు, పిఎసిఎస్ బ్యాంకు ఏర్పాటు కొరకు మంత్రిని కోరారు. మోటకొండూర్ మండలంలో రోడ్లు గుంతల మయంగా మారిందని మంత్రికి తెలుపగా డబుల్ రోడ్ మంజూరు చేయించి ఇవాళ శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. రాష్ట్రంలో ఎక్కువగా ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండలంలోనే 350 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా ఇప్పుడు మరో 50 ఇండ్ల పత్రాలు లబ్ధిదారులకు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కొత్తగా పెళ్లయిన, పిల్లలను రేషన్ కార్డులో చేర్పించాలన్న, ఆరోగ్యశ్రీ ఉపయోగించుకోవాలన్న రేషన్ కార్డు ప్రతి పేదవారికి అవసరమని ప్రజా ప్రభుత్వం ఆలోచించి ప్రతి పేదవారికి రేషన్ కార్డు ఇవ్వాలనే సంకల్పనతో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది. ప్రతి పేదవారు సన్న బియ్యంతో కడుపునిండా తినాలన్నదే ప్రజా పాలన ఉద్దేశమన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న రకం బియ్యంకు బోనస్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేపడుతున్నామన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యతమిస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచన అని గుణంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఆలేరు ను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ..మోటకొండూర్ మండలానికి తాసిల్దార్ , ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ నూతన భవనాల ఏర్పాటుకు 10 కోట్లు మంజూరు చేసి ఈరోజు శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రికి ధన్యవాదాలు తెలియజేయాలన్నారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు భవనాలు లేక అధికారులు ఇబ్బంది పడుతున్నారని కొత్త భవనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల సమస్యలు అందుబాటులో ఉంటూ పరిష్కరించేందుకు మంత్రి సూచనల మేరకు నూతన భవనాలు 6 నెలల్లో పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీలో జిల్లా ప్రథమ స్థానంలో అన్నారు. లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడంలో కూడా యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రంలో ముందుందన్నారు. జిల్లాలో రోడ్ల మరమ్మత్తుల సమస్యల కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మోట మండలంలో డబుల్ రోడ్డు నిర్మాణం కు నిధులు మంజూరు అయ్యాయన్నారు. మహిళలకు 36 కోట్లు బ్యాంకు లింకేంజి ద్వారా ఇచ్చామన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు.

అనంతరం మోటకొండూరు మండలానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలు అందజేశారు.తదుపరి మోటకొండూర్ మహిళ సంఘాలకు మహిళ సమైక్య ద్వారా 13.73 కోట్ల చెక్కును మంత్రి చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, విమల వెంకటేష్, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, పిడి డిఆర్డిఏ నాగిరెడ్డి, పిడి హౌసింగ్ విజయ సింగ్, ఎమ్మార్వో ,దివ్యవాణి, ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అతలాకుతలం చేస్తున్న తుఫాను

తెలిపారు. ప్రస్తుతానికి చెన్నైకి 520కి.మీ, కాకినాడకి 570 కి.మీ, విశాఖపట్నంకి 600 కి.మీ దూరంలో కేంద్రీకృతం అయింది. మొంథా తుపాను పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉంది. తుపాను ప్రభావంతో తీరం వెంబడి గంటకు 90–110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండండి ప్రఖర్ జైన్ సూచించారు.

**ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని ఫోన్**

మొంథా తుఫాన్ ఏపీపై ప్రభావం చూపుతున్న తరుణంలో సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుఫాన్ పరిస్థితిపై మోదీ ఆరా తీశారు. తుఫాన్ సమయంలో కేంద్రం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. సీఎం కార్యాలయంలో సమన్వయ బాధ్యతను కూటమి ప్రభుత్వం మంత్రి లోకేష్ కి అప్పగించింది. సీఎం ఆఫీసు నుంచే తుఫాన్ ప్రభావంపై లోకేష్ అందరు మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలను, ఇతర ఉన్నతాధికారులతో సమన్వయం చేస్తున్నారు. మొంథా తుపాను ప్రభావాన్ని ఎప్పటికప్పుడూ అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని, వరద పరిస్థితిపై సీఎం ఆఫీసుకు అప్ డేట్ ఇవ్వాలని సూచించారు. ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యల కోసం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విపత్తుల నిర్వహణ శాఖ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసింది. బాపట్ల జిల్లా కలెక్టరేట్తో పాటు డివిజన్, మండలం కేంద్రాల్లో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసి తుపాను పరిస్థితిని సమీక్షిస్తున్నారు కలెక్టర్ వినోద్కుమార్, తుపాను ప్రత్యేక అధికారి వేణుగోపాల్రెడ్డి. ఏమైనా సాయం కావాలంటే బాపట్ల కంట్రోల్ రూమ్ నంబర్ 08643 220226కు ఫోన్ చేయాలని అధికారులకు సూచించారు. సూర్యలంక బీచ్కు వెళ్లే మార్గాన్ని అధికారులు మూసివేశారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లొద్దని మత్స్యకారులను హెచ్చరించారు. నిత్యావసర సరకులు, అత్యవసర మందులను అధికారులు సిద్ధం చేశారు. కలెక్టర్ వినోద్కుమార్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**మొంథా తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు.**

మొంథా తుపాను దృష్ట్యా అక్టోబర్ 30 వరకు అధికారులకు సెలవులు రద్దు చేసింది ఏపీ ప్రభుత్వం. సహాయ చర్యల నిమిత్తం రూ.19 కోట్లు విడుదల చేసి తుపాను పరిస్థితిని ఎదుర్కొనేందుకు ముందుగానే సిద్ధమైంది. ఎస్డీఆర్ఎఫ్, ఏపీఎస్డీఎంఏ కేంద్రాలు, 16 శాటిలైట్ ఫోన్లు ఏర్పాటు చేశారు. 57 తీర ప్రాంత మండలాల పరిధిలో 219 తుపాను షెల్టర్లు.. సముద్రంలో 62 మెకనైజ్డ్ బోట్లను ఒడ్డుకు రప్పించేందుకు ఏర్పాట్లు చేశారు. సముద్ర తీరాల్లో పర్యాటకుల రాకపోకలపై నిషేధం విధించి కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటున్నారు. అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరులో విద్యాసంస్థలకు ఎల్లుండి వరకు సెలవులు ప్రకటించారు. ప.గో, ఏలూరు, బాపట్ల, కడపలో విద్యాసంస్థలకు రెండు రోజులు సెలవులు ఇచ్చారు.

## ఫుల్ జోష్‌లో కేసీఆర్

కామెంట్స్ చేశారు కేసీఆర్. ఇదే సమయంలో వచ్చే రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తామని అధినేత కేసీఆర్ నమ్మకంగా చెప్పడం బీఆర్ఎస్ నేతలకు బూస్టప్ ఇచ్చిందట. ఫాంహౌస్ మీటింగ్‌లో గులాబీ బాస్ మాట తీరును గమనించిన కారు పార్టీ లీడర్లు..సార్ మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతున్నారని అంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కేసీఆర్ ఒక సభలో పాల్గొంటారని అంటున్నారు. ఇక ఇక్కడి నుంచి మునుపటిలా యాక్టీవ్ కాబోతున్నారట. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది కాబట్టి..ఇప్పటినుంచే ప్రత్యేక కార్యాచరణతో మందుకెళ్లాలని కేసీఆర్ డిసైడ్ అయినట్లు తెలంగాణ భవన్ వర్గాల టాక్.ఈ క్రమంలోనే ఇకపై కేసీఆర్ రెగ్యులర్‌గా తెలంగాణ భవన్‌కు రానున్నట్లు తెలుస్తోంది. పార్టీ లీడర్లతో వరుస సమావేశాలు, కార్యకర్తల మీటింగ్‌లు, ప్రజా సమస్యలపై కార్యాచరణ రూపొందించడం వంటి యాక్టివిటీతో గులాబీ దళపతి బిజీ బిజీగా గడపనున్నారని ముఖ్య నేతలు చెబుతున్నారు.పరిస్థితులను బట్టి జిల్లాల పర్యటనలకు వెళ్లేందుకు కూడా ఆయన ప్లాన్ చేస్తున్నారట. ఇదే గనుక జరిగితే బీఆర్ఎస్ పార్టీలో మునుపటి జోష్ వస్తుందని, మళ్లీ వచ్చే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చేందుకు ఎంతో యూజ్ అవుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏదైనా సార్ ఫుల్ యాక్టీవ్‌గా కనిపించడంతో లీడర్లకు తిరిగి అధికారంలోకి వచ్చినంత ఆనందం కలిగిందని అంటున్నారు.

## పాకిస్తాన్, ఆఫ్గన్,... మధ్యలో ట్రంప్

పేర్కొంది. అయితే, తాలిబన్ల మొండి వైఖరి, అహేతుక వాదనల వల్ల చర్చలు ముందుకు సాగడం లేదని పాక్ మీడియా సంస్థ 'జియో న్యూస్' తన కథనంలో వెల్లడించింది. అఫ్ఘన్ భూభాగం నుంచి పనిచేస్తున్న ఉగ్రవాద నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇస్లామాబాద్ గట్టిగా పట్టుబట్టింది. పాకిస్థాన్ ఆందోళనలను తాలిబన్లకు అర్థమయ్యేలా చెప్పేందుకు టర్కీ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శాంతి చర్చలు విఫలమైతే తాలిబన్లతో 'సంపూర్ణ యుద్ధానికి' దిగుతామని ఆయన స్పష్టం చేశారు. అయితే, గత నాలుగైదు రోజులుగా సరిహద్దుల్లో ఎలాంటి ఘర్షణలు జరగలేదని, తొలి విడత చర్చల్లో అంగీకరించిన అంశాల్లో 80 శాతం ఇప్పటికే అమలవుతున్నాయని కూడా ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, పాక్–అఫ్ఘన్ వివాదాన్ని తానే పరిష్కరిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకొచ్చారు. మలేషియాలో జరిగిన ఆసియాన్ సదస్సులో ఆయన మాట్లాడుతూ "పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్ మధ్య మళ్లీ వివాదం మొదలైందని విన్నాను. కానీ నేను దాన్ని చాలా త్వరగా పరిష్కరిస్తాను. వాళ్లిద్దరూ నాకు తెలుసు" అని వ్యాఖ్యానించారు. వివాదాలను పరిష్కరించడం తనకు బాగా చేతనైన పని అని, దీని ద్వారా లక్షలాది ప్రాణాలను కాపాడగలనని ఆయన అన్నారు.గతంలో భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించడంలో తానే కీలకపాత్ర పోషించానని ట్రంప్ పలుమార్లు చెప్పుకున్నారు. పాక్ ప్రధాని సైతం ట్రంప్‌ను 'శాంతి మనిషి' అని అభివర్ణించారు. అయితే, ఇస్లామాబాద్‌తో కాల్పుల విరమణ విషయంలో ఎలాంటి మూడో వ్యక్తి మధ్యవర్తిత్వం లేదని భారత్ అప్పట్లో స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## డిజిటల్ అరెస్ట్‌పై సుప్రీం సీరియస్

విచారణ చేపట్టింది. ఈ తరహా మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ప్రథమ సమాచార నివేదికల (ఎఫ్ఐఆర్) వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. "దేశవ్యాప్తంగా ఒకేరీతిలో దర్యాప్తు జరిగేలా చూసేందుకు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేస్తున్నాం" అని ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసాలు కేవలం దేశవ్యాప్తంగానే కాకుండా, దేశ సరిహద్దులు దాటి కూడా జరుగుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకే ఈ కేసుల దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగించేందుకు మొగ్గు చూపుతున్నట్లు సూచించింది.కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఇలాంటి అనేక కేసులను సీబీఐ ఇప్పటికే దర్యాప్తు చేస్తోందని, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సైబర్ క్రైమ్ విభాగం సాంకేతిక సహకారం అందిస్తోందని కోర్టుకు తెలిపారు. అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి మాట్లాడుతూ, ఈ మోసాల వెనుక ఉన్న మనీలాండరింగ్ ముఠాలు భారత్ బయట నుంచి, ముఖ్యంగా మయన్మార్, థాయ్‌లాండ్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్నాయని వివరించారు. విచారణ సందర్భంగా, హర్యానా ప్రభుత్వం స్పందిస్తూ... అంబాలా సైబర్ క్రైమ్ బ్రాంచ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలియజేసింది. సంబంధిత ఇతర ఎఫ్ఐఆర్‌ల వివరాలు సమర్పించేందుకు వారం రోజుల సమయం కోరగా, ధర్మాసనం అనుమతించింది.ఈ క్రమంలో, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తమ పరిధిలో నమోదైన 'డిజిటల్ అరెస్ట్' సంబంధిత ఎఫ్ఐఆర్‌ల వివరాలను అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రస్తుతానికి అధికారికంగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాల్సిన అవసరం లేదని, కేవలం కేసుల వివరాలను రికార్డుల రూపంలో అందించాలని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ నివేదికలు సమర్పించిన తర్వాత ఈ కేసుపై తదుపరి విచారణ జరగనుంది.





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో టీపీసీసీ ఆధ్వర్యంలో టూరిజం ప్లాజా లో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటి సియం భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్ లు, తదితరులు పాల్గొన్నారు.

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి)



## జగద్గిరిగుట్టలోని డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్ప.. ఉపయోగం ఏమి లేదు

### భారత కమ్యునిస్టు పార్టీ మండల కార్యవర్గ సభ్యులు: ప్రవీణ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27(వాయిస్ టుడే): జగద్గిరిగుట్ట హెచ్.ఎం.టి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలకు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది.నిత్యం గుట్ట నుండి షాపూర్ వరకు వేలాది వాహనాలు తిరుగుతుంటాయి,అలాగే చుట్టూ పక్కల బస్తీల్లో వేల కుటుంబాలు నివాసముంటున్నాయి.రోజు పలు బస్తుల్లోంచి చెత్త సేకరించిన వాహనాలు ఇక్కడకు వచ్చి చేతను డంప్ చేసే సమయంలో రాంకీ యాజమాన్యం మున్సిపల్ అధికారుల అశ్రద్ధ వల్ల నిత్యం అక్కడ ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది.అదే విధంగా చేత సేకరణ వాహనదారులు రోడ్లపై చేతను వేసి వెళ్ళడం వల్ల స్థానికంగా విపరీతమైన వాసన , దోమల బెడద వల్ల స్థానిక ప్రజలకు డెంగ్యూ,మలేరియా లాంటి వైరల్ జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది.ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు నేడు ప్రజలకు గుదిబండలా మారిందని ప్రజలు వాపోతున్నారు.ఎవరైనా మర్చిపోయి రోడ్డు పైన చెత్త వేస్తే ఫైన్ వేసే అధికారులు ఇప్పుడు చెత్త సేకరణ వాహనాలు రాంగ్ రూట్లో ఆపిన చేతను రోడ్లపై వేసినా ప్రజలకు ఇబ్బందులు కలిగించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దేనికి సంకేతం అని విమర్శించారు.ఇకనైనా అధికారులు, యాజమాన్యం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.



నెక్లెస్ రోడ్ లో జాన్ సేవ సంఘ్ ఆధ్వర్యంలో చాట్ పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో వేలాది మంది పాలుగోన్నారు. బీహార్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ట్యాంక్ బాండ్ పై జరిగిన "చట్ పూజ" కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దంపతులు.

## టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర స్థాయి మైనార్టీ సమావేశం..



హైద్రాబాద్ (వాయిస్ టుడే):టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర స్థాయి మైనార్టీ సమావేశం శంషాబాద్ లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, KTR, మాజీ ఉప ముఖ్య మంత్రి, మహమూద్ అలీ, రాష్ట్ర ముఖ్య మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలనీ మైనారిటీ లకు సూచించారు. నకిరేకల్ మాజీ MLA, చిరుమర్తి లింగయ్య,పిలుపు మేరకు బిఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గ, నాయకులు, చిట్యాల, నార్కట్పల్లి, రామన్నపేట, కట్టంగూరు,మాజీఎంపీటీసీ కోఆప్షన్ సభ్యులు, షేక్ మోసిన్, యం డి. వాజీద్, యం డి ఆమెర్, జానీ పాషా మరియు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు Sk చాంద్, తదితరులు పాల్గొన్నారు.



## దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకున్న ఎస్.పీ.ఎఫ్ పోలీస్‌లు

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట : యాదాద్రి కొండపైన 26 తారీకు ఉదయం11 గంటలకు లింగంపల్లి వనజ వైఫ్ ఆఫ్ %ఔ/శీ% ప్రవీణ్ 29వయస్సు న్యూ మారుతి నగర్ కొత్తపేట్ హైదరాబాద్ యాదగిరిగుట్ట దేవస్థానము దర్శనం అయిన అనంతరం తిరిగి వెళ్తున్న సమయంలో కొండపై నగర బస్టాండ్లో తన పర్సు పోయినది ఇట్టి పర్సన్ %ంజూట% కంట్రోల్ రూమ్ వద్దకు వచ్చి ఆపై విషయాన్ని తెలిపినది ఆ యొక్క పర్సులో 40.000రూపాయలు ఉన్నవి %ూజూట% సిబ్బంది %ూ×% అనిల్ %ూూ×% శ్రీనివాస్ రెడ్డి మరియు %ూూ×% నాగేశ్వరరావు ఘటనస్థితికి చేరుకొని జరిగిన విషయాన్ని గమనించి సీసీటీవీ ఫుటేజ్ లో %ూ=ూ×%. శ్రీకాంత్ మరియు హెూంగార్డ్స్ శ్రీశైలం ఉమెన్ హెూంగార్డు హేమలత ఇన్వాల్వ్ దొంగ ఉన్న మల్ రెడ్డి సునీత వైఫ్ మహేశ్వరి రెడ్డి ఆర్.బి రెడ్డి నగర్ బాలాపూర్ హైదరాబాద్ ఒప్పుకోవడమైంది మేము కొండపైన ఎఫ్ సి ఎఫ్. %జ.ం.శీ% తెలపడం జరిగింది కొండ కింద యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ అప్పగించడం జరిగింది.



## ఎస్ జె ఎచ్ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ కాంగ్రెస్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎస్ జె ఎచ్ ఫంక్షన్ హాల్ ని ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, ఆరిఫ్, పండరి, బోయిని వెంకటేష్, రషీద్, రషీద్ బేగ్, సతీష్ బాబు, శ్రీనివాస్ రావు, గఫ్ఫార్, రహీమ్ , ఖలీమ్ , అజమ్ , అమీర్, అసిఫ్ పాల్గొన్నారు.



## మంత్రి వివేక్ వెంకటస్వామి కలిసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్27(వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపించేందుకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ ప్రచారంలో పాల్గోన్నారు

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతున్న ప్రజా పాలన విధానాన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు అనునిత్యం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయి అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై అసత్యలను అంటకట్టి గెలువాలని చూడటం వారి భ్రమ మాత్రమే అన్నారు చిన్న శ్రీశైలం యాదవ్ తో సహాయం కోరిన వారే అసత్యాన్ని ప్రచురించడం చాలా బాధాకరం అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపై నియోజకవర్గం ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింహా రావు పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వనభోజనాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొలుకుల జైహింద్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27(వాయిస్ టుడే): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో భూదేవి హిల్స్ లో కార్తీక మాసం సందర్భంగా మొదటి సోమవారం రోజున రోడ్ నెంబర్.2సోదరిమణులు అందరూ కలిసి వనభోజనాలను కార్యక్రమం చేయడం జరిగినది వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజనాల కార్యక్రమానికి కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై వనభోజనాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విట్టల్ ముదిరాజ్. మల్లేశ్వరరావు డాక్టర్ శ్రీనివాస్. శ్రీను హనుమంతు. రమేష్ రఘు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



## చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి కోటీ దీపోత్సవ మహెూత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ పరిధి కైలాస హిల్స్ లో శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరిదేవి సిద్ధిపీఠం వారి ఆధ్వర్యంలో భక్తి భావంతో నిర్వహించిన కోటీ దీపోత్సవ మహెూత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనందంగా అనిపించింది.ఈ పవిత్ర కార్యక్రమాన్ని శ్రద్ధగా నిర్వహించిన నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.





# ఘనంగా ముద్దగౌని సతీష్ గౌడ్ అన్న ప్రసాద వితరణ

### సతీష్ గురుస్వామి ఆధ్వర్యంలో వెయ్యి మందికి అన్నదానం

### భారీ సంఖ్యలో పాల్గొన్న స్వాములు, భక్తులు

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ కే. కోటేశ్వరరావు

ఎల్బీనగర్, (వాయిస్ టుడే) : శ్రీ మల్లికార్జున భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షులు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ గురుస్వామి గత 15 సంవత్సరాలుగా శివ స్వాములకు ఉచిత మాలాధారణ, 41 రోజుల వసతి, నిత్యాన్నదానం చేపడుతున్నారు. అదేవిధంగా ఈ సోమవారం కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ జోన్ అడిషనల్ డీసీపీ కే. కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. అంతకుముందు అడిషనల్ డీసీపీని సతీష్ గురుస్వామి, వారి స్వాముల బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ సతీష్ గురుస్వామి చేస్తున్న సేవలను కొనియాడారు. ముందు ముందు ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. తమను ఆహ్వానించి స్వామివారి సేవలో భాగం చేసినందుకు సతీష్ గురుస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

సతీష్ గురుస్వామి మాట్లాడుతూ... శివతత్వాన్ని పెంచడమే లక్ష్యంగా శ్రీ మల్లికార్జున భక్త సమాజం పనిచేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఉచిత మాలధారణ నిత్యాన్నదానం కొనసాగుతుందన్నారు. ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ చూపించిన మార్గంలో వెళ్తూ శివతత్వాన్ని పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అతి త్వరలో 1000 మంది శివ స్వాములతో కాలినడకన శ్రీశైలానికి వెళ్లి స్వామివారిని దర్శించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర సమాచార( హక్కు) కమిషన్ (ఆర్.టి.ఐ ) చైర్మన్ బోరెడ్డి అయోధ్య రెడ్డి తో హయత్ నగర్ మదర్ డైరీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ బోయిని నాగరాజు సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి గ్రామంలో సమావేశమైన దృశ్యం.

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే)

## గడప గడప వెళ్లి ప్రచారం నిర్వహించిన టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత



జూబ్లీహిల్స్ 27 అక్టోబర్ (వాయిస్ టుడే )ఎర్రగడ్డ డివిజన్ న్యూ శాస్త్రి నగర్ జనప్రియ బంజారా నగర్ పర్యటించిన టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గడపగడప వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ టిఆర్ఎస్ పార్టీను ఓటు వేసి గెలిపించాలని కోరారు. పద్మ దేవేందర్ రెడ్డి స్పీకర్ మాజీ.. ఫాతిమా.బేగం ఫతేనగర్ సతీష్ గౌడ్.. ఎర్రగడ్డ కాంటెస్టెంట్ కార్పొరేటర్ పల్లవి యాదవ్ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు డి సంజీవ..జావీద్.. సయ్యద్ రసూల్.. సుదర్శన్ రెడ్డి.. చేతన్.. ఆచార్య.. జయంత్.. సంజీవ్ నాయక్.. సిద్దు.. ఇతర బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఛత్ పూజ మహోత్సవ కార్యక్రమం

### ఛత్ పూజ కార్యక్రమంలో ఈటల రాజేందర్‌తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినా చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27(వాయిస్ టుడే): భక్తి, విశ్వాసాల సమ్మేళనంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించిన ఛత్ పూజ కార్యక్రమాలు.. 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఫాక్స్ సాగర్ చెరువు కట్ట వద్ద ఛత్ పూజ సేవా సమితి వారి ఆధ్వర్యంలో భక్తి భావంతో జరిగిన ఛత్ పూజ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి . 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్.రెడ్డి నగర్ హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన ఛత్ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.



## ఏవిబిపురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెద్దింటి సింహాద్రి, కలమట వెంకట్రావు

కూకట్ పల్లి, అక్టోబర్ 27(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం 121 కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఏవి బి పురం వెల్ఫేర్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా పెద్దింటి సింహాద్రి, ప్రధాన కార్యదర్శిగా కలమట వెంకట్రావులు గెలుపొందారు. ఈ ఉవారు టీ పి సి సి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో ఏ వి బి పురం వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో గెలుపొందిన వారిని అభినందిస్తూ వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, పి నాగిరెడ్డి, మేకల రమేష్, లక్ష్మయ్య, గోవింద్, ఏవీబీపురం వాసులు ఫల్గుణరావు, చంద్రావు లక్ష్మణరావు పి వెంకట్రావు ఎస్ వెంకట్రావు ఎల్తారకేష్ కే రాము టి ప్రసాద్ ఎస్ జయ రావు పి పాపారావు ఆర్ కుమార్ యు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించిన హరిప్రసాద్‌కు అభినందనలు



కూకట్ పల్లి, అక్టోబర్ 27(వాయిస్ టుడే): హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికలలో మూడోసారి సంయుక్త కార్యదర్శిగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన చిలుకూరి హరిప్రసాద్‌కు మున్నూరు కాపు ఐక్య పోరాట సమితి అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి కట్టెల సుభాష్ లు అభినందనలు తెలిపారు.ఈ నేపథ్యంలో హరిప్రసాద్ కు 1000 ఓట్లలో 600 ఓట్లు పోల్ అయ్యాయి, 157 ఓట్ల ఆదికత్వంతో తన సమీప ప్రత్యర్థిపై ఘన విజయం సాధించడం అభినందనీయమన్నారు. టీవీ9 సీనియర్ రిపోర్టర్ గా పని చేస్తున్నారు. గతంలో చిలుకూరి హరిప్రసాద్ ఆంధ్రప్రభ దినపత్రికలో, సిటీ కేబుల్ న్యూస్ ఛానల్ లో పనిచేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో గతంలో కార్యవర్గ సభ్యులుగా కూడా ఎన్నికైనారని వారు తెలిపారు.

# పత్రికలకు ప్రాణవాయువు పాత్రికేయులే...

**-జర్నలిజంలో నైతికత అవసరం**

**-డిజిటల్ మీడియాలో విశ్వసనీయత ఉండాలి**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



ఉప్పల్( వాయిస్ టుడే ప్రతినిధి) :- పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైతే...పత్రికలకు పాత్రికేయులు ప్రాణవాయువు అని సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు.పత్రికలు ఎన్ని వచ్చినా, పాత్రికేయులు అందించే జర్నలిజంలో నైతికత లేకపోతే ఆ పత్రికలు మనుగడ సాగించలేవని అన్నారు. ఆదివారం బోయిన్ పల్లిలోని సిక్ విలేజ్ రోడ్ లో సాయి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా,జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక కేంద్ర కార్యాలయాన్ని ఆయన పలువురు ప్రముఖతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, సమాజంలో అలలా వస్తున్న సోషల్ మీడియాలో ప్రింట్ మీడియా కొట్టుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ మీడియా పట్ల ప్రజలకు గట్టి నమ్మకం కలిగే విధంగా నిస్వార్థం, నిజాయితీతో కూడిన సేవలందించాలని సూచించారు. జర్నలిజం విలువలను కాపాడటానికి, నిజాయితీ, ఖచ్చితత్వం, నిష్పాక్షికత,ప్రజల పట్ల గౌరవం వంటి నైతిక సూత్రాలను పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. వార్తలను సేకరించడంలో, విశ్లేషించడంలో ఈ విలువలకు కట్టుబడి ఉండటం, వార్తా మూలాలను ధృవీకరించుకోవడం, నిష్పాక్షికంగా నివేదించడం, సమాజ సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా జర్నలిజం విశ్వసనీయతను కాపాడుకోవాలని అన్నారు.

ప్రస్తుత సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం అత్యంత అవసరమని, ఆవైపుగా మీడియా సంస్థలు, జర్నలిస్టులు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, ఐజీ రమేష్ రెడ్డి, గజల్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు ఉమామహేశ్వర్ రావు,ఏపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, జ్యోతి పత్రిక ఎడిటర్ నాంపల్లి శ్రీనివాస్, హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా సీఈఓ వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ఆటో కార్మికులు సిద్ధం

### – మాజీ మంత్రి మల్లారెడ్డి

జూబ్లీహిల్స్ 27 అక్టోబర్ (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగల్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డి. సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ ఎమ్మెల్యే..టీ. మధు.. డాక్టర్ సంజీవ ఎమ్మెల్లే.. ఎర్రవలి దయాకర్ రావు.. భాస్కర్ రావు మాజీ ఎమ్మెల్లే..ఎమ్ ఆనంద్..మల్లారెడ్డి మాజీ మంత్రి.. తదితరులు మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. “ఆటో డ్రైవర్ల నోట్లో మన్ను కొట్టినట్టుగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని అనాలోచితంగా అమలు చేయడం వల్ల మహిళలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రజల జీవితాలను సవ్యంగా మార్చాల్సిన ప్రభుత్వ నిర్ణయాలు గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. ఒక పాలసీ తీసుకున్నప్పుడు దాని పర్యవసానాలు కూడా ఆలోచించాలి కానీ ఈ ప్రభుత్వం అలా చేయడం లేదు,” అన్నారు.

“ఇప్పటివరకు 161 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నా కూడా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత విచారకరం. ఆటో కార్మికులకు సహాయం చేయాల్సింది పోయి, నిర్దయగా చాలానాలు విధించి వారిని ఆర్థికంగా దెబ్బతీస్తోంది. ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుంది. ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగే వరకు మేము మౌనంగా ఉండం,” అని స్పష్టం చేశారు. ప్రజల ఆత్మగౌరవం, అభివృద్ధి ఆశలను తాకిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని పేర్కొంటూ ఆయన అన్నారు “ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రజల ఆగ్రహానికి ప్రతీకగా మారనుంది. ఆటో కార్మికులు, వర్కింగ్ క్లాస్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి చెంపదెబ్బ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు,” అని తెలిపారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు.. ఈ సమావేశంలో.డి. సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ ఎమ్మెల్యే..టీ. మధు.. డాక్టర్ సంజీవ ఎమ్మెల్లే.. ఎర్రవలి దయాకర్ రావు.. భాస్కర్ రావు మాజీ ఎమ్మెల్లే..ఎమ్ ఆనంద్..మల్లారెడ్డి మాజీ మంత్రి.. వెంగళరావు నగర్ కార్పొరేటర్ దీదిప్య రావు.. తరపున టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో భక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలు

### వెలుగులు విరజిమ్ముతున్న పుణ్యక్షేత్రం

హైద్రాబాద్ (వాయిస్ టుడే):యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాలతో కార్తీక మాసం పురస్కరించుకొని ఆలయంలో వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలతో భక్తుల్లో ఆధ్యాత్మికత, సంప్రదాయాలను ప్రోత్సహించే లా దేవాలయం ప్రత్యేక కార్యక్రమాల కు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వందలాది భక్తులు శివాలయం, ఆలయం వెలిగించిన దీపాలతో ఆ ప్రాంతమంతా కాంతివంతంగా మారడంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. మహిళల కోసం ప్రత్యేకంగా వాయినాలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మహిళలు సాంప్రదాయంగా పాల్గొని వందలాది దీపాలు వెలిగించి, పూజలు చేసి, హారతులు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల క్షేమం కోరారు. ఆలయ అధికారులు, సిబ్బంది కలిసి ఏర్పాట్లు సమగ్రంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు విరాహత్ అలీ క్షమాపణ చెప్పాలి.. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి సహచర జర్నలిస్టులను ఉద్దేశించి టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఒక జర్నలిస్టు యూనియన్ కు అధ్యక్షుడుగా ఉండి తోటి జర్నలిస్టులను”విషసర్పాలని, బుడ్డర్ ఖాన్ లని, కొన్ని జర్నలిస్టు సంఘాలను బుడ్డ సంఘాలు అంటూ కించపర్చడం, దూషించడం, తూలనాడడం సరైంది కాదని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు పేర్కొన్నారు. విషసర్పాలన్నీ ఏకమైనా తమను ఏమీ చేయలేకపోయాయంటూ సోషల్ మీడియాలో తెగ రెచ్చిపోయి పోస్టులు పెట్టడం జర్నలిస్టులను బాధించిందని అన్నారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల సందర్భంగా గెలుపు లక్ష్యంగా అందరూ అవగాహనతో లేదా కూటమిగా ఏర్పడి పోటీ చేయడం సర్వసాధారణం. అలాంటి పరిస్థితుల్లో ప్యానెల్‌లో పోటీ చేసినా,స్వతంత్రంగా పోటీ చేసినా గెలుపు ఓటములు సహజమని, అంతమాత్రాన ఓడిపోయిన జర్నలిస్టులను ఉద్దేశించి విరాహత్ అలీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సహించరానిదని వారన్నారు. విరాహత్ అలీ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించు కోవాలని, సహచర జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ వల్ల జర్నలిస్టులకు ఒరిగిందేమిటో, జర్నలిస్టుల సంక్షేమానికి ఏం చేశారో చెప్పకుండా ఎన్నికల పేరుతో ఒక వర్గం, ఒక యూనియన్ పెత్తనంతో క్లబ్ ను తమ కబంధహస్తాల్లో పెట్టుకొని ఆటాడుతున్నారని ధ్వజమెత్తారు. మంచి వాతావరణంలో జరగాల్సిన ప్రెస్ క్లబ్ ఎన్నికలను గందరగోళం చేసి లక్షల రూపాయలు ఖర్చు పెట్టి రాజకీయం చేయడం, సభ్యులను తప్పుదోవ పట్టించడం బాధాకరమని అన్నారు. నిన్న జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు,అదేవిధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికల్లో పోటీ చేసి గట్టి పోటీ ఇచ్చిన అభ్యర్థులకు వారు అభినందనలు తెలిపారు. గెలుపొందిన నూతన కార్యవర్గం రాబోయే రెండేళ్లలో ఏ ఒక్క రాజకీయ పార్టీకి, యూనియన్ లకు తలొగ్గకుండా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమాని కృషి చేయాలని వారు కోరారు.

# రాష్ట్రంలో నిద్రావస్థలో విద్యారంగం

## విద్యార్థుల భవిష్యత్‌తో రేవంత్ రెడ్డి చెలగాటం....

## ఫీజు బకాయిలను విడుదల చేయకుంటే ఛలో హైదరాబాద్

## ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ




సికింద్రాబాద్, అక్టోబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, విద్యా వ్యవస్థను నిద్రవస్థలోకి తీసుకెళ్తున్నారని ఎస్ఎఫ్ఐ విమర్శించింది. ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రజనీకాంత్ టి నాగరాజులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ముఖ్యమంత్రి హామీ మేరకు 1200 కోట్లయినా విడుదల చేయాలని కోరింది. లేని పక్షంలో అక్టోబర్ 30 న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలు, ఇంజనీరింగ్, పీజీ, ఫార్మసీ, మెడికల్, ప్రొఫెషనల్ విద్యాసంస్థలు యూనివర్సిటీల బంద్ ప్రకటిస్తున్నట్లు పిలుపునిచ్చింది. బంద్ కు విద్యార్థులు తల్లిదండ్రులు యాజమాన్యాలు సహకరించాలని కోరింది. ఫీజులు బకాయిలు రాలేదన్న పేరుతో రియంబర్స్మెంట్ ఫీజులు విద్యార్థుల నుంచి బలవంతంగా వసూలు చేస్తున్నారని, పేద ఎస్సీ ఎస్టీ వెనుకబడిన మైనార్టీ వర్గాల విద్యార్థులు లక్షలాది రూపాయలు చెల్లించాలని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం విద్యార్థులకు భరోసా ఇచ్చేలా ఫీజులు చెల్లింపు కోసం గ్యారెంటీ ఇచ్చి, జీవో విడుదల చేయాలని విద్యార్థుల భవిష్యత్తు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి విద్యాశాఖ పై అవగాహన లేకపోవడం వల్ల విద్య ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం లేదని విద్యారంగం నిద్రవస్తులకి వెళుతుందని అన్నారు. విద్యాశాఖ మంత్రి గా ముఖ్యమంత్రి ఉండి కనీసం ఇన్ని సంవత్సరాల నుండి విద్యార్థులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వెల్లబుచ్చారు. విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు, డైట్, కాస్మోటిక్ ఛార్జీల బకాయిలు, ఫీజు బకాయిలు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ముఖ్యమంత్రి స్పందించడం లేదని, వెంటనే విద్యారంగం సమస్యలపై రివ్యూ సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.మమత,రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కార్తీక్, లెనిన్,హైదరాబాద్ జిల్లా నాయకులు నాగేందర్, స్టాలిన్ లు పాల్గొని మాట్లాడారు.



## రక్తదానం.. మహాదానం

### ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి: ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ నర్సయ్య

### ఓయూలో మెగా రక్తదాన శిబిరం...

సికింద్రాబాద్ అక్టోబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): రక్తదానం మహాదానం అని, ఆపదలో ప్రాణదానం చేయగల సదవకాశం రక్తదాతలకు మాత్రమే ఉంటుందని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ నర్సయ్య పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఫంక్షన్ హాల్‌లో ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ నర్సయ్య, ఓయూ ఏసీపీ జగన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, పీస్ కమిటీ సభ్యులు, రాజకీయ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ నర్సయ్య మాట్లాడుతూ ఈస్ట్ జోన్‌లో రెండు చోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, దాదాపు వెయ్యి యూనిట్ల రక్తం సేకరించామని, అవి పేదవారికి ఉపయోగపడేలా బ్లడ్ బ్యాంక్‌లకు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి. గణేష్ కూడా పాల్గొని రక్తదానం చేశారు. గాంధీ మెడికల్ కాలేజ్ ప్రతినిధుల చేతుల మీదుగా అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ జగన్ ఆయనకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ ఏసిపి జగన్, క్రైమ్ డిఐ రవికుమార్, లాలాగూడ పోలీస్ స్టేషన్, ఓయూ పోలీస్ స్టేషన్, వారసిగూడ పోలీస్ స్టేషన్, చిలకలగూడ పోలీస్ స్టేషన్, కుంట పోలీస్ స్టేషన్, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌దే....

### మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్....

సికింద్రాబాద్, అక్టోబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పక్కా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు సోమవారం ముషీరాబాద్ అడిగ్మెట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరణం సురేష్ నేతృతంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్ (టిల్లు) హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ అన్ని మతాలకు వర్గాలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఇతర పార్టీలకు ఓటు వేస్తే వృధా అవుతుందని అనుకొని కాంగ్రెస్ వైపు వేసేందుకు ముగ్గు చూపుతున్నారని తెలిపారు. జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రాణాలను కాపాడటానికి రక్తదానం ఎంతో అవసరం

### రక్తదానం అలవాటుగా మారాలి: సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి



సికింద్రాబాద్, అక్టోబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలని, ప్రాణాలను కాపాడటానికి రక్తదానం ఎంతో అవసరమనీ, రక్తదానం అలవాటుగా మారాలని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి అభిప్రాయ పడ్డారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్ లో చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ల ఆద్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని డిసిపి శిల్పవల్లి ప్రారంభించి మాట్లాడారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీసులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని రక్త దానం చేశారు. అమరవీరుల స్ఫూర్తితో ముందుకు వచ్చి రక్తదానం అందించిన దాతలకు డీసీపీ శిల్పవల్లి సర్టిఫికెట్లను అందించారు. చిక్కడపల్లి సబ్ డివిజన్ ఏసిపి రమేష్ కుమార్, ఇన్స్ పెక్టర్లు రాజు నాయక్, రాంబాబు, ముషీరాబాద్, చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

### ఓయూలో మెగా రక్తదాన శిబిరం



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఫంక్షన్ హాల్‌లో ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ నర్సయ్య, ఓయూ ఏసీపీ జగన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, పీస్ కమిటీ సభ్యులు, రాజకీయ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ నర్సయ్య మాట్లాడుతూ "రక్తదానం మహాదానం. ఆపదలో ప్రాణదానం చేయగల సదవకాశం ఇది. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈస్ట్ జోన్‌లో రెండు చోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, దాదాపు వెయ్యి యూనిట్ల రక్తం సేకరించామని, అవి పేదవారికి ఉపయోగపడేలా బ్లడ్ బ్యాంక్‌లకు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి. గణేష్ కూడా పాల్గొని రక్తదానం చేశారు. గాంధీ మెడికల్ కాలేజ్ ప్రతినిధుల చేతుల మీదుగా అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ జగన్ ఆయనకు సర్టిఫికెట్ అందజేశారు. నర్సయ్య... ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ... జగన్... ఏ సి పి ఈస్ట్ జోన్.. క్రైమ్ డిఐ రవికుమార్ .. మొత్తం ఐదు పోలీస్ స్టేషన్లో పరిధిలోనీ లాలాగూడ పోలీస్ స్టేషన్, ఓయూ పోలీస్ స్టేషన్, వారసిగూడ పోలీస్ స్టేషన్, చిలకలగూడ పోలీస్ స్టేషన్, కుంట పోలీస్ స్టేషన్, సిఐలు ఎస్ఐలు.. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు సునీల్ ముదిరాజ్, శ్రీనివాసులు గౌడ్



సికింద్రాబాద్ (వాయిస్ టుడే):పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా ఈస్ట్ జోన్ డిసిపి కార్యాలయం పరిధిలో ఓయూ, చిలకలగూడ పోలీస్ స్టేషన్ డివిజన్ల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఓయూ నాన్ టీచింగ్ హెూమ్ ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిహెచ్ సునీల్ ముదిరాజ్, పాలకూరల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేశారు. పోలీస్ అధికారులతో కలిసి వారు మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పది అన్నారు. రక్త దాతలు ప్రాణదాతలుగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.




## ఓయూ అధ్యాపకుల ప్రమోషన్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

### 24 రోజుల నుంచి నిరసనలు: ఓయూ టీచర్స్ అసోసియేషన్

సికింద్రాబాద్, అక్టోబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి):ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన సిఏఎస్ ఇంటర్వ్యూలో అధ్యాపకుల ప్రమోషన్స్ పై జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అందరికీ న్యాయం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం భోజన విరామం సమయంలో సైన్స్ కాలేజీ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించిన అధ్యాపకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ దాదాపు 24 రోజుల నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీని ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దాలని చెప్తుంది అందులో తమ అధ్యాపకుల సేవలను ఉపయోగించుకోరా అని ప్రశ్నించారు. సిఏఎస్ ప్రమోషన్ ఇంటర్వ్యూలు ట్రాన్స్పరెంట్గా నిర్వహించామనడం, 48 అధ్యాపకులకు నాలెడ్జ్ లేదనడం శుద్ధ తప్పు అన్నారు. 48 మంది అధ్యాపకులకు తగిన న్యాయం చేయాలని కోరారు లేనిచో రానున్న రోజుల్లో తమ నిరసన కార్యక్రమం లంచ్ అవర్ లోనే కాకుండా ఉధృతం చేస్తామన్నారు. ధర్నాలు, ర్యాలీలు, రౌండ్ టేబుల్ వంటి సమావేశ కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఔట అధ్యక్షులు మనోహర్ రావు, అధ్యాపకులు వెంకట్ దాస్, నతానియల్, మెలిసా ఎలెన్, వెంకటేశ్వర రావు, పద్మజ,మనోహర్, డి అపర్ణ, సురేష్ కుమార్, సంధ్యారెడ్డి పద్మజ, ఎంవి రమణారావు, రమేష్ సార్, అపర్ణ ,మాధురి, శశికళ,సుజాత,పి రమేష్ తదితరులు ఉన్నారు.

## పెన్షనర్ల నాలుగు డిమాండ్లను పరిష్కరించాలి

### లేని పక్షంలో నవంబర్ 7న నిరసన దీక్ష ...

### తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

సికింద్రాబాద్, అక్టోబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ పెన్షనర్ల కు సంబంధించి ప్రధానమైన నాలుగు డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించక పోతే నవంబర్ 7న ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో నిరసన దీక్ష నిర్వహిస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంటకండ్ల దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి. చంద్రశేఖర్‌లు తెలిపారు. ఈ మేరకు సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో రెండు లక్షల 60 వేల మంది తో కూడిన తమ సంఘం డిమాండ్లపై పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లకు విన్నవించామని, వారు హామి ఇచ్చి అమలు చేయక పోవడం శోచనీయమన్నారు. కేవలం రూ.390 కోట్లు ఉద్యోగులకు కేటాయించినట్లు జూన్ 5 న నిర్వహించిన కేబినెట్ మీటింగ్ లో ప్రభుత్వం చెప్పిందని, ఇవి పెన్షనర్లకు ఏమాత్రం సరిపోవన్నారు. పెన్షనర్లకు నెలకు వెయ్యి కోట్లు అయినా కేటాయించాలన్నారు. పెన్షనర్లకు ఈహెచ్ఎస్ ద్వారా నగదు రహిత వైద్య సదుపాయాలను అమలు చేయాలని, పెన్షనర్స్ బెనిఫిట్స్‌ను క్లియర్‌చేయాలని, పిఆర్‌సీని సత్వరం అమలు చేయాలని, ఐదు డిఆర్‌లను విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలని, లేని పక్షంలో 10 వేల మంది పెన్షనర్లతో నిరసన దీక్ష చేపడతామన్నారు. పెన్షనర్ల నిరసన దీక్ష ఆందోళన వరకు ప్రభుత్వం వెళ్లనీయకుండా ఆ లోగా తమ డిమాండ్లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పి. శ్యామ్ రావు, లక్ష్మీ నరసింహ రావు, గంగారెడ్డి, శంకర్ రెడ్డి, ఈశ్వరయ్య, ప్రహ్లాద రావు, హైదరాబాద్ ప్రసిడెంట్ టీ. ఇందర్ సింగ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఏ గోపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎస్. జగదీశ్వర్, మేడ్చల్ ప్రసిడెంట్ వీ. వెంకట్ రామ్ రెడ్డి, నల్గొండ ప్రసిడెంట్ జి. వెంకట్ రెడ్డి, సంగారెడ్డి జనరల్ సెక్రటరీ బీ. మురళీధర్ పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు తక్షణమే విడుదల చేయాలి

## ఓయూ పర్యటనలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## జార్జిరెడ్డి పి డి ఎస్ యు




సికింద్రాబాద్, అక్టోబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయ్ పర్యటనలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని జార్జి రెడ్డి పిడిఎస్యు డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి లు మాట్లాడారు. తెలంగాణలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు విడుదల పై ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కూడా గ్యారంటీ లేకపోవడం విద్యా రంగం పై ప్రభుత్వ పాధన్యతలేమీ నీ తెలుపుతుందని అన్నారు. నవంబర్ 03 నుండి నిరవధిక సమ్మె నోటీస్ ఇచ్చిన యాజమాన్య సంఘాలతో చర్చించి విద్యార్థులు ఎకడమిక్ ఇయర్ నష్టపోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓయూ పర్యటన సదర్భంగా ఓయూ అభివృద్ధి పై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నూతన విద్యార్థులు మెస్ డిపాజిట్లు రూపంలో వేలాది రూపాయలు నేటికి చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హెూదాలో ఇచ్చిన హామీలపై తక్షణమే కార్యచరణ ప్రారంభించాలని, విద్యార్థి సంఘాలతో, విద్యార్థులతో చర్చించి పూర్తి స్థాయిలో ఓయూ అభివృద్ధి కి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల కోసం , ఓయూ పర్యటనలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలు కోసం జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మందా సురేష్, నాయకులు ఎస్.అంజి, వెంకటేశ్, ధనుష్ ,శివ, నవ్య శ్రీ, కళాచారి, రంజిత్, తిరుపతి, పవన్, ప్రణీత, లక్ష్మీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తికోసం రక్తసంబంధాన్ని మరిచిన చెల్లె!

**మేనల్లుడు బావ గూండాలతో దాడి.**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు.**



వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 27 మేడిపల్లి: ఆస్తికోసం రక్త సంబంధాన్ని మరిచి ఒక్క తల్లి రక్తం పంచుకొని పుట్టిన చెల్లే ఆస్తికోసం తన పై భర్త తన మేనల్లుడు కొంతమంది గుండాలతో కలిసి ఆస్తుల వదిలేసి పోండి కాదు కూడదంటే చంపేస్తామంటూ బెదిరించి తనపై దాడి చేసి గాయపరిచారంటు బాధితుడు బోరున విలపించాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి కాలనీ రోడ్ నెంబర్ 16 లో నివాసముంటున్న ఉసిరివెల్లి అంబాజీ తండ్రి పుల్లయ్య తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో తన మేనల్లుడు మోర్తాల దీపక్, చెల్లె మోర్తాల విజయలక్ష్మి,బావ ప్రభాకర్ కొంతమంది రౌడీలతో ఇంట్లోకి చొరపడి నిర్దిస్తున్న తనపై దాడి చేసి గాయపరిచారని, తనను చంపుతామని బెదిరించారని బాధితుడు ఉసిరివెల్లి అంబాజీ మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.తన చెల్లె విజయలక్ష్మి, బావ ప్రభాకర్, మేనల్లుడు దీపక్ వారి అనుచరులతో ప్రాణభయం ఉందని తనకు రక్షణ కల్పించాలని పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో కోరారు. పోలీసులు పిర్యాదుపై విచారణ జరిపి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నట్లు తెలిపారన్నారు.

## వేములవాడ భీమేశ్వర ఆలయంలో కార్తీక సోమవారం భక్తుల రద్దీ



వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 27: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని, వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనార్థం విచ్చేశారు. కార్తీక మాసపు మొదటి సోమవారం అయినందున భీమేశ్వరాలయం సమీపంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్వామివారికి ప్రీతికరమైన కోడెముక్కులు, అభిషేకాలు, గండా దీపం, నిత్య కళ్యాణం, చండీ హోమం, సత్యనారాయణ వ్రతాలు, లింగార్చనలు వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భక్తులు ఉసిరిచెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించి, భక్తి శ్రద్ధలతో దీపారాధనలు చేశారు. ప్రతి కార్తీక సోమవారం శ్రీ స్వామివారికి మరియు అనుబంధ పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, లింగార్చనలు ఆలయ అర్చకులు మరియు వేదపండితులచే వైదికంగా నిర్వహించబడునని అధికారులు తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా చూడాలని ఈవో ఆలయ సిబ్బందికి సూచించారు. భీమేశ్వరంలో ఏర్పాటుచేసిన వివిధ సౌకర్యాల గూర్చి భక్తుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.



## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**విద్యార్థులతో కూర్చొని పలు అంశాలపై చర్చ.**

**ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్..**

**తంగళ్లపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ..**

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 27: రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండలంలోని కేజీబీవీ. విద్యాలయం ఆవరణలో 9 వ తరగతి విద్యార్థులకు బయో సైన్సులోని లిఫోటో సింథసిస్‌లిపై వివరించారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డీఈవోను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. సందర్శనలో కేజీబీవీ ఎస్ఓ శ్యామల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన ఏఎంసీ చైర్మన్

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 27: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర,రాగట్లపల్లె ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన హెచ్పి పెట్రోల్ బంక్ నిర్వాహకులు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ బాలచందర్ రెడ్డి పెట్రోల్ బంక్ ను ఈ రోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ సాబేర బేగం షేక్ గౌస్, హెచ్పి సేల్స్ ఆఫీసర్ బలరాం శర్మ , ముఖ్య అతిథులు డాక్టర్ సత్యనారాయణ స్వామి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రముఖ సీనియర్ జర్నలిస్టు బాలచందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.



## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో పాల్గొన్న ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 27: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది . కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పోలీసు అమరవీరులకు జోహార్లు ప్రజలకు ఇట్లాంటి ఇబ్బందులు కలిగిన తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందుండి ఆదుకునే మొదటి వ్యక్తి పోలీస్ అన్నారు. 100 నంబర్ కు ఫోన్ కొట్టగానే వెంటనే స్పందించి ప్రజల కి రక్షణ కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తు ఆపదలో ముందుండే వ్యక్తులు మన పోలీస్ అన్నలు అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలతో మమేకమైనా కూడా అదే సందర్భంలో సంఘవిద్రోహ శక్తుల పట్ల ఘాటుగా వ్యవహరిస్తూ ప్రజలకు మంచి చేయడం లో ముందుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు, మండల నాయకులు సీనియర్ నాయకులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## హుజూర్నగర్‌లో జాబు మేళ విజయవంతం



సూర్యాపేట, అక్టోబర్ 27 వాయిస్ టుడే (ప్రతినిధి). మారుముల ప్రాంతాలలో ఉండే యువత చాలా మంది ఇంజనీర్ చదివిన హైదరాబాద్ వెళ్ళి ఎలా జాబ్ పొందాలో తెలియక ఇబ్బంది పడ్డారని అందుకే హుజూర్నగర్ పట్టణంకి కార్పొరేట్ 259 కంపెనీ లు తీసుకొని వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించటం జరిగిందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఈ రోజు చాలా మంది యువతి యువకులతో మాట్లాడితే ఇదే సమస్య చెప్పారని ఈ రోజు జాబ్ మేళా ద్వారా 3041 మందికి నియామక పత్రాలు ఇచ్చామని, 1533 మందిని షార్ట్ లిస్ట్ చేయటం జరిగిందని మొత్తం 4574 మందికి ఉద్యోగం పొందటంతో తాను సంతృప్తి చెందినానని నిరుద్యోగ సమస్య ను తగ్గించేందుకు ప్రజా ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామరావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,తన్నీర్ మల్లిఖార్జున్, దొంగరి వెంకటేశ్వర్లు,కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

**- అదనపు ఎస్పీ చంద్రయ్య**

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 27: రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషి గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.అలాగే పోలీస్ శాఖ, ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.సైకిల్ ర్యాలీలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్,ఆర్.ఐలు మధుకర్, రమేష్ ,యాదగిరి,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కౌన్సిల్‌గా ఎన్నికైన వైవీకి సన్మానం



సూర్యాపేట, అక్టోబర్ 27(వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లుగా ఎన్నికైన, నడిగూడెం మండలం రామాపురం కు చెందిన , ఏనుగుల వీరాంజనేయులు ను సన్మానిస్తున్న. గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ అధ్యక్షులు సంఘానీ రజినీకాంత్ ,తెలంగాణ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, నల్గొండ జిల్లా అధ్యక్షులు తూ టి జనార్ధన్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పనింద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి. బుక్క రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాది కుటుంబానికి 6.15 లక్షల చెక్ పంపిణీ

కోదాడ అర్బన్, అక్టోబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ కోర్టులో యువన్యాయవాదిగా పనిచేస్తూ జులై 19,2025న అనారోగ్యంతో మరణించిన యాతాకుల క్రాంతి కుటుంబానికి బార్ కౌన్సిల్ నుండి వచ్చిన రూ.6 లక్షల15 వేల రూపాయల చెక్ ను సోమవారం నాడు కోదాడ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిహెచ్.లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ యాతాకుల క్రాంతి యువ న్యాయవాది గా పని చేస్తూ అకాల మరణం చెందడం వారి కుటుంబానికి తీరని లోటన్నారు. ఎంతో భవిష్యత్తు కల్గిన న్యాయవాది క్రాంతి మరణానికి పరిహారం గా తెలంగాణ బార్ కౌన్సిల్ వెల్ఫేర్ ఫండ్ నుండి కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంజూరు చేయించిన నష్టపరిహారం డబ్బులు రూ.6లక్షల 15వేల రూపాయలను న్యాయవాది క్రాంతి కుటుంబానికి ఇవ్వడం జరుగుతుందన్నారు.న్యాయవాదులు తమ వృత్తి ఒత్తిడిలో పడి తమ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేసుకోవద్దన్నారు.న్యాయవాది ఆరోగ్యంగా ఉంటేనే కక్షిదారులకు న్యాయం చేయగల్గుతాన్నారు,ప్రతి న్యాయవాది విద్యా,విజ్ఞానం, ఆరోగ్యం కల్గివుండాలని అదే గొప్ప సంపద అన్నారు. న్యాయవాది క్రాంతి కుటుంబాన్ని ఆదుకోవడంలో భాగంగా వారి తల్లిదండ్రులు యాతాకుల విజయ,ఏసోబు లకు చెక్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, ప్రధానకార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు ఎస్.రాధాకృష్ణ మూర్తి,దేవబత్తిని నాగార్జున రావు,పాలేటి నాగేశ్వరరావు, సాధు శరత్ బాబు,దొడ్డ శ్రీధర్,తమ్మినేని హనుమంతరావు,చల్లా కొండల్ రెడ్డి, యశ్వంత్ రామారావు,కోదూరు వెంకటేశ్వరరావు,హుస్సేన్, గోవర్ధన్, పాషా,మీరా,పాణి,బండి వీరభద్రరావు పాల్గొన్నారు.

## ధాన్యం రోడ్లపై పోసి ఒకరి మరణానికి మనం కారణం కారాదు

**ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలి**

**హుస్నాబాద్ ఏసీపి సదానందం**



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 27 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ సదానందం మాట్లాడుతూ.. రోడ్లపై ధాన్యం, పోయవద్దు: రాత్రి వేళల్లో వాహనదారులు స్పష్టంగా చూడలేక ప్రమాదాలు జరగవచ్చని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే మూడు నుంచి నాలుగు సంఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్రమాదం జరిగితే బాధ్యత రైతుదే: రోడ్డు మీద ధాన్యం పోసి ప్రమాదం జరిగితే, సంబంధిత రైతుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజల ప్రాణం ముఖ్యం:**

"ఒకరి నిర్లక్ష్యం మరొకరి ప్రాణాన్ని బలి తీసుకోకూడదు. ఒకరి మరణానికి మనం కారణం కారాదు" అని స్పష్టం చేశారు.

వేరే ప్రత్యామ్నాయాలు చూడండి: రైతులు సాధ్యమైనంతవరకు రోడ్లకు అడ్డంగా కాకుండా పక్కన ఉన్న సురక్షిత ప్రదేశాల్లోనే ధాన్యం, మక్కలు ఆరబెట్టాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి: ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని, అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.



## పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

**హుస్నాబాద్ పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది**

**ఉత్సవంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు**

**పట్టణ పురవీధుల గుండా అమరవీరులను స్మరించుకుంటూ కొనసాగిన సైకిల్ ర్యాలీ**

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 27 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఈరోజు అంబేద్కర్ చౌరస్తా రోడ్డు నుండి సైకిల్ ర్యాలీని నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఈరోజు సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని. పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు, మరియు సైకిల్ రేసులో పాల్గొనే యువకులు తదితరులు పాల్గొన్నారు.



## స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పూర్తి బకాయిల విషయంలో దున్నపోతు మీద వాన పడినట్లు వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**– ABVP రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్**

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 27 హుస్నాబాద్ ప్రతినిధు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పూర్తి బకాయిలను వెంటనే విడుదల చేయాలని దున్నపోతుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల మొండి వైఖరి కారణంగా రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రెండు సార్లు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని బంద్ కు పిలుపును ఇవ్వడం ఏ కాక మరొక సారి బంద్ కి సిద్ధమవుతున్నారు అంటేనే ఈ ప్రభుత్వానికి విద్యావ్యవస్థపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని, ఇప్పటికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతూ మన రాష్ట్ర బడ్జెట్లో నిధులు లేవంటూ దసరాకు 600 దీపావళికి 600 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చారు కానీ కనీసం ఆ హామీని కూడా పట్టించుకోకుండా వాళ్లు ఇస్తాం అన్న 600 కోట్లు కూడా ఇవ్వకుండా విద్యార్థులను విస్మరిస్తున్నారు ఇప్పటికైనా పూర్తి బకాయిలను చెల్లించి పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సోయి లేదు ఈ రవ్వంత ముఖ్యమంత్రికి మరియు మంత్రులకు, ఇప్పటికే మన రాష్ట్రంలో విద్యార్థులు రోడ్ల పాలయ్యారంటే సగం సగం నిధులు ఇస్తామని చెప్పుతు విద్యార్థులను అడుక్కునేలా చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి పెండింగ్ లో ఉన్న 8300 కోట్ల పూర్తి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్రంలో మంత్రులను ముఖ్యమంత్రి ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అర్ధాంతరంగా మీ ప్రభుత్వాన్ని గద్దెదింపడానికి తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమానికి విద్యార్థి లోకం సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, నగర కార్యదర్శి చరణ్, నగరు ఉపాధ్యక్షులు రాజు, రాహుల్, నగర సంయుక్త కార్యదర్శి అంజి, నగర్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ రిత్విక్, సంతోష్, సిద్దు విద్యార్థులు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లా కేంద్రంలో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**పీజీ కాలేజీ భూములు కబ్జాలకు గురికాకుండా కాపాడవలసిందిగా కోరుతున్నాం**


**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతున్నాం**

**నిర్మల్ జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 27: పీజీ కాలేజ్ ని బేస్ చేసుకుని యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ భవనంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో ఉన్న పీజీ కాలేజ్ ని బేస్ చేసుకుని నూతన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ దిగవత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేస్తానన్న యూనివర్సిటీని ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మల్ జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లాలో ఉన్నంత విద్య లేక దూర ప్రాంతాలకు వెళ్లలేక మధ్యలోనే విద్యను ఆపేసే పరిస్థితి ఏర్పడుతుంది కావున జ్ఞాన సరస్వతి పేరిట నిర్మల్ జిల్లా కేంద్రంగా విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాలని యూనివర్సిటీ ఏర్పాటయితే యువతకు ఉన్నంత విద్య అందుబాటులో ఉంటుందని స్థానికంగానే ఉన్నంత విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది కావున యూనివర్సిటీ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేస్తున్నాం లేనియెడల దశలవారీగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగాంబర్ సింగారి వెంకటేష్, పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఎ ఐ స్ ఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైలాస్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నం శివాజీ గౌడ్ జస్వంత్, రాకేష్, కార్తీక్, రాజు, రంజిత్ కుమార్, రవి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సర్పంచ్-నిడమర్తి సౌజన్య**



కృష్ణా జిల్లా-గన్నవరం: మూడు రోజుల పాటు తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గన్నవరం గ్రామ పంచాయితీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య అన్నారు. ప్రభుత్వం పలు రకాలుగా పలు వైద్య శిబిరాలు, అత్యవసర కాల్ సెంటర్లు ఏర్పాటు చేసిందని,ముంపు ప్రాంతాల్లో ప్రజలు అధికారులకు సమాచారం అందించాలని కోరారు, ముంపు ప్రాంతాల్లో ఉన్న ఉన్న ప్రజలను రక్షించి వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు.అదేవిధంగా లోతట్టు ప్రాంతాల ప్రజల సురక్షితంగా ఉండేందుకు వీలుగా గన్నవరం లో ప్రభుత్వ బాలుర హైస్కూల్ లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని ప్రజలు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సౌజన్య ఒక ప్రకటనలో కోరారు.

# వార్షిక తనిఖీల్లో కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



కోరుట్ల.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 27: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.. ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి. మహిళల భద్రతకు ప్రాధాన్యం నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తనిఖీ సందర్భంగా ఎస్పీ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు,రిజిస్టర్లు,క్రైమ్ రికార్డులు,జనరల్ డైరీ,ఆర్మీ రూమ్,స్టోర్స్,లాకప్ రూమ్‌లను పరిశీలించారు.పెండింగ్‌లో ఉన్న కేసులను రివ్యూ చేసి,విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు.

స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు,నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ........... ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలి. ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. గతంతో పోల్చుకుంటే నేరాల రేటు తగ్గుముఖం పట్టింది.

ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలి అని సూచించారు.

అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలన, యువతలో చట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.

ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 స్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ...పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.

సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పచ్చదనం,పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,కోరుట్ల మెటుపల్లి సి.ఐ సురేష్,అనిల్ కుమార్,ఎస్సై లు చిరంజీవి,రామచందర్,శ్రీధర్ రెడ్డి, నవీన్,కిరణ్ కుమార్,రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 27 : నిర్మల్ జిల్లాలోని దివ్యనగర్ లో గల 534 సర్వేనెంబర్ లోనీ ప్రభుత్వ భూమిలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నీ ఏర్పాటు చేయాలని జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి స్వామి మాట్లాడుతూ జిల్లా లోని నిరుద్యోగ యువతి యువకులకు ఉపయోగపడే విధంగా జిల్లా కి స్టడీ సర్కిల్ ని కేటాయించాలని వారు కోరారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఈ పురుషోత్తం, ఆకుల రమేష్, మదస్తు భూమేష్, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు



## నిర్మల్ ప్రజావాణికి తరలివచ్చిన ప్రజలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 27: నిర్మల్ సోమవారం నిర్మల్ కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమత్ ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం కలెక్టరేట్ కు వచ్చి దరఖాస్తులు సమర్పించారు ఈ కార్యక్రమంలో అతను కలెక్టర్ కిషోర్ కుమార్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## భక్తాంజనేయ స్వామి దేవాలయం పునరుద్ధరణకు ఆర్థిక చేయూత!

**మిట్టపల్లి ప్రవీణ్ కుమార్**

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా (వాయిస్ టుడే): సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామంలోని హనుమాన్ నగర్ లో గల భక్తాంజనేయ స్వామి దేవాలయం పునరుద్ధరణకు సామాజిక కార్యకర్త బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, పది వేల నూట పదహారు రూపాయలు అందించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి దేవాలయాలు మన హిందూత్వాన్ని కాపాడడానికి దోహదపడతాయన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ కు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ సుల్తానాబాద్ రూరల్ మండలం జనరల్ సెక్రెటరీ కొల్లూరి సంతోష్ కుమార్ శేఖర్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ మద్యం దుకాణాలకు లక్కీడ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 27: నిర్మల్ మద్యం దుకాణాల లైసెన్స్ ఎంపిక దార్ల లక్కీ డ్రా సోమవారం నిర్మల్ కలెక్టరేట్లో కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగింది ఎక్సైంజ్ సూపరెడెంట్ అబ్దుల్ రజాక్ జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మొత్తం 47 మద్యం దుకాణాలకు లక్కీ డ్రా నిర్వహించింది ఎంపికైన లబ్ధిదారులు వెంటనే లైసెన్సులను అందజేశారు ఈ ప్రక్రియ పారదర్శకంగా పూర్తయింది



## నిజాయతీగా ఉండటమే కాదు.. అవినీతిని అడ్డుకోవాలి

**సింగరేణి విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ఈడీ (కోల్ మూవ్ మెంట్)చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 27: ప్రతీ ఒక్కరూ తాము నిజాయతీగా ఉండటమే కాక తమ చుట్టూ ఏవైన అవినీతి, అక్రమాలు జరుగుతుంటే వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని విజిలెన్స్ అనేది ఒక సమిష్టి బాధ్యత అని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం (27వ తేదీ) ఆయన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రారంభ సమావేశంలో ప్రసంగించారు. దేశ అభివృద్ధికి అవినీతి ఒక పెద్ద అవరోధం అన్నారు. దీనిని ఎదుర్కోవటం ప్రతీ పౌరుడి యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో అన్ని విభాగాలు, పారదర్శకంగా అవినీతి రహితంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఏదైనా అక్రమం లేదా అవినీతి, సింగరేణి ఆస్తుల అన్యాక్రాంతం వంటి విషయాలు దృష్టికి వచ్చినట్లయితే వాటిని అరికట్టడం కోసం విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలన్నారు. అక్రమాలను అరికట్టడంలో కార్మికులు, ఉద్యోగులు, అధికారులు తమ వంతుగా సహకారం అందించాలని సహకారం అందించిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు. ప్రతీ ఒక్కరూ జాగరూకతతో వ్యవహరిస్తే అవినీతిరహిత భారతావని సాధ్యమేనని, భారతదేశం ఒక అభివృద్ధి చెందిన దేశం అనే స్వప్నాన్ని సహకారం చేసుకోగలరని తెలిపారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ముందుగా హైదరాబాద్ కార్యాలయంలోని ఉద్యోగులు, అధికారులతో కలిసి పౌరుల సత్య నిష్ట ప్రతిజ్ఞను సేకరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్ జీఎం(ఈ అండ్ ఎం) విశ్వనాథ రాజు, జీఎం(సివిల్) వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై అక్టోబర్ 31న గ్రామపంచాయతీ కార్యాలయ ముట్టడి

**సిపిఎం నేతలు కారం పుల్లయ్య, ం గడ్డం స్వామి వెల్లడి**

భద్రాచలం, అక్టోబర్ 27 (వాయిస్ టుడే): గ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 31న సిపిఎం ఆధ్వర్యం లో భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యాలయం ను ముట్టడించనున్నట్లు సిపిఎం నాయకులు కారం పుల్లయ్య, గడ్డం స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమస్యలపై దరఖాస్తులు తీసుకొని ప్రజలు పాల్గొనాలని వారు కోరారు. భద్రాచలం గ్రామపంచాయతీకి గత 11 సంవత్సరాలు గా పాలకమండలి లేకపోవడంతో అధికారుల ఇష్టారాజ్యం అయిపోయిందని, పంచాయతీ పరిధిలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. గ్రామపంచాయతీకి ఐఏఎస్ అధికారి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న సమస్యలపై దృష్టి సారించడంలో వైఫల్యం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సమరభేరి పాదయాత్రను సోమవారం ఆయన ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన సమస్యలపై గ్రామ సభ నిర్వహించి నిధులు కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం గ్రామపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా వున్న ఐటిడిఏ పిఓ సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు. గ్రామ పంచాయతీ కి ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నా సమగ్రమైన ప్రణాళిక లేకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయని అన్నారు. కాలనీలలో అవసరమైన చోట డ్రైన్లు నిర్మాణం చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షానికి అనేక ఇండ్లు ముంపుకు గురవుతున్నాయని అన్నారు. డ్రైన్లు, సిసి రోడ్లు, వీధిలైట్లు, మంచినీటి బోర్లు, కల్వర్టులు, తదితర సమస్యలు పాదయాత్ర దృష్టికి వచ్చాయని ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



**జగదీష్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి...**

**గిరిజన సంఘం అధ్యక్షులు సోయం జోగారావు..**

13వ ఎంపీటీసీ సిగ్మెంట్ పరిధిలోని జగదీష్ కాలనీ, ఎంపీ కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదివాసి గిరిజన సంఘం పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగదీష్ కాలనీ ఎంపీ కాలనీ మధ్యలో కల్వర్టు నిర్మాణం కోరుకు గత ఆరు నెలల క్రితం గోడలు కట్టి స్లాబు వెయ్యకుండా వదిలేసారని ఆ కల్వర్టు గోడలపై చెక్కబల్ల వేసుకొని కాలనీవాసులు భయం భయంగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ సమస్యపై పలు దఫాలుగా గ్రామపంచాయతీ ఈవో మరియు స్పెషల్ ఆఫీసర్ పిఓకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ పరిష్కరించకపోవడం శోచనీయమని అన్నారు. నిత్యం పిల్లలు, వృద్దులు ఆ కల్వర్టుపై ఉన్న బల్లపై నడవడం వల్ల తీవ్రభయంతో ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఆ నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జగదీష్ కాలనీలో ఇంటర్నల్ రోడ్లు వేయకపోవడం కొత్తగా అవసరం ఉన్నచోట డ్రైనేజీలు నిర్మించకపోవడంతో చిన్న వర్షానికి కాలనీ ముంపుకు గురవుతుందని ఈ విషయం అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని అన్నారు. తక్షణమే జగదీష్ కాలనీలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సమస్యలపై సమరభేరి పాదయాత్ర కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు అంబోజి రత్నం, డి. కనక శ్రీ, కుంజా శ్రీనివాస్, జీవనజ్యోతి, ఎన్ నాగరాజు, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్,శాఖ కార్యదర్శులు డి రామకృష్ణ, కాకా రమణ,జి.నాగలక్ష్మి, ఎర్నాగుల నాగమణి, పి ముత్యాలరావు,జి. ఝాన్సీ, పుణ్యవతి, ఎస్కే అలేమా, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఏ.జే గౌతమి, వై. పూర్ణిమ దేవి, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సున్నం ప్రవీణ్, కుంజ విజయ, పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, బేగం పాల్గొన్నారు.

# తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర కో కన్వీనర్‌గా చెల్పూరి రాము ఎన్నిక

జమ్మికుంట అక్టోబర్ 27 (వాయిస్ టుడే): జనగామ జిల్లాలో సెప్టెంబర్ 26 తేదీన జరిగిన పత్తి రైతుల రాష్ట్ర సదస్సులో రాష్ట్ర కో కన్వీనర్ గా కరీంనగర్ జిల్లాకు చెందిన చెల్పూరి రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కిసాన్ సభ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి సమక్షంలో జరిగింది. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ శోభన్ పాల్గొని ప్రసంగించారు. సోమవారం రోజున జమ్మికుంటలో రాము మాట్లాడుతూ, నా పైన నమ్మకం పెట్టుకొని నన్ను పత్తి రైతుల రాష్ట్ర కోకన్వీనర్ గా రెండోసారి ఎన్నుకున్నందుకు జూలకంటి రంగారెడ్డి కి, మరియు మూడు శోభన్ కి వివిధ జిల్లాల పత్తి రైతులకు ప్రతినిధులకు ప్రత్యేక విప్లవ వందనాలు తెలియజేశారు.

**రాష్ట్ర కమిటీ డిమాండ్స్:**

సిసిఐ ద్వారా పత్తికొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి.

కాపాస్ కిసాన్ యాప్ అమలు వెనక్కి తీసుకోవాలి

రైతులు పండించిన పత్తి పంటను ఎక్కడైన స్వేచ్ఛగా విక్రయించే అవకాశం కల్పించాలి.



రైతులు పండించిన పత్తి మ్యాశ్చర్ తేమ తో సంబంధం లేకుండా సిసిఐ కొనుగోలు చేయాలి.

పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం సుంకాన్ని కొనసాగించాలి.

క్వింటాల్ పత్తికి రూ.10,075 ధర నిర్ణయించాలి.

పత్తి కొనుగోలు బాధ్యత నుండి తప్పుకోవడానికే ధరల వ్యత్యాస పథకం.

**ఉద్యమ కార్యాచరణ**

1.రాష్ట్రవ్యాప్తంగా వర్షాలతో తడిసి ముద్దయిన పత్తి పంటలు - నష్టపరిహారం ఇవ్వాలని పంటల సందర్శన యాత్రలు

2.రాష్ట్రవ్యాప్తంగా సిసిఐ రీజినల్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు నవంబర్ 10 న వరంగల్, నవంబర్ 17న ఆదిలాబాద్ , మహబూబ్ నగర్

3. నవంబర్ 10 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా కపాస్ కిసాన్ యాప్ అమలు వెనక్కి తీసుకోవాలని, యాప్ తో నిమిత్తం లేకుండా సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయాలని, రైతుల పత్తిని తేమ క్వాలిటీ పేరుతో రిజెక్ట్ చేయకుండా కొనుగోలు చేయాలని సందర్శనలు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను సీసీఐని నీరుగారిచే ప్రయత్నాలను రైతాంగంలో ఎండగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి: ప్రణవ్

**- గ్రామాల సమస్యలే ప్రధాన ఎజెండాగా సాగిన సమావేశాలు**

**- సీనియారిటితో పాటు సిన్సియారిటీ కూడా ముఖ్యమే..**

**- కార్యకర్తలకు ప్రజల సమస్యలపై దిశా-నిర్దేశం చేసిన పీపుల్ లీడర్..**

**- కోవర్ట్ రాజకీయాలపై, గ్రూప్ రాజకీయలపై పూర్తి నివేదిక ఉంది.**

**- కార్యకర్తలకు అండగా ఉంటా..**



ఇల్లందకుంట అక్టోబర్ 27 (వాయిస్ టుడే): గ్రామాల్లో సమస్యలపై ఎక్కడా రాజీపడవద్దని,సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధిగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు.పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా 6,28,000/- విలువ చేసే 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామాల్లోని లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు త్వరితగతిన బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలి కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని,పదేళ్లనుండి ఎదురుచూసిన ఇందిరమ్మ ఇళ్ళు,ఉచిత సన్న బియ్యం,రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ పథకం పెంపులాంటి పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ వచ్చాయని,అలాగే నూతన రేషన్ కార్డులు,నంబర్ ఆడిషన్స్,మహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటివి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందని ఇది జనాల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు. కోవర్ట్,గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కష్టపడి పనిచేస్తే ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో మొదటి స్థానంలో వచ్చామో రాబోయే స్థానిక పోరులో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషితో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రోడ్డు,ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రణవ్..**

ఇల్లందకుంట మండల పర్యటనలో భాగంగా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు ఎలా జరుగుతున్నాయి,ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని ఎలాంటి ఆలస్యం చేయకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు.పలువురు వృద్ధులు ప్రణవ్ ను చూసి ఆయన్ను కలవడానికి ఉత్సాహం చూపెట్టారు. వారి తాత వొడితల రాజేశ్వర్ రావు తో ఉన్న అనుభవాలను ప్రణవ్ తో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల నాయకులు పాల్గొన్నారు.



## మహారాష్ట్ర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విచార్ మంచ్ రాష్ట్ర స్థాయి సమాజ్ భూషణ్ తెలంగాణ తల్లి బిడ్డకు అవార్డు ప్రధానం

**డీబీఏ వ్యవస్థాపకులు మనోజ్ జాదవ్ చేతిలో మీద రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న కాంబ్లే సూర్యకాంత్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 27: మహారాష్ట్ర యుత్మా జిల్లా అరణి తాలూకా మహాలక్ష్మి లైన్ సభ గృహంలో తేదీ 25 అక్టోబర్ 2025 నాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విచార్ మంచ్ రత్నగిరి (భారత్ రిజి )ఆధ్వర్యంలో మహారాష్ట్రలో రాష్ట్ర స్థాయి సమాజ్ భూషణ్ అవార్డు వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. మహారాష్ట్రలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాహిత్య విచార్ మంచ్ రాష్ట్రస్థాయి సమాజ్ భూషణ్ అవార్డు తెలంగాణ రాష్ట్రానికి దక్కడం గర్వకారణం తెలంగాణ సుపుత్రుడు సూర్యకాంత్ సోపాన్ కాంబ్లే కి మహారాష్ట్ర రాష్ట్ర స్థాయి సమాజ్ భూషణ్ అవార్డును డి బి ఏ వ్యవస్థాపకులు మరియు అవార్డు వేదిక ఛైర్మన్ శ్రీ. మనోజ్ జాదవ్, మరియు ప్రధాన కార్యదర్శి భావనా ??ఖోబ్రగడే, చేతిలో మీద సన్మానపత్రం తో సన్మాన చిత్రపటం మరియు మహారాష్ట్ర రాష్ట్రస్థాయి సమాజభూషణం అవార్డు సన్మాన పత్రం చిత్రపటంతో తమ చేతుల మీదుగా అందుకున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాహిత్య విచార్ మంచ్ జాతీయస్థాయి కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు, సంధ్యా ఖర్తాడే, సుమన్ మనోహర్, కార్యదర్శి, సంగీత కలిన్, డి, మనీష్ వైకర్. వేదికపై ప్రముఖుల సమక్షంలో. డి బి ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ప్రకటించి మహారాష్ట్ర రాష్ట్రస్థాయి అవార్డు సన్మానం పత్రం ప్రకటించడం జరిగింది అలాగే వైద్యనాథ స్వామి సందీప్ కామ్ లే విజయలక్ష్మి అందరికీ సన్మాన పత్రం ఇతర పటాన్ని సన్మానం అందించడం జరిగింది.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.అక్టోబర్27బీ నవోదయ హైస్కూల్ ప్రిన్సిపాల్ బత్తిని జగదీశ్వర్ గౌడ్ చిన్న కుమార్తె అనుజ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం సాయంత్రం వారి కుటుంబాన్ని జగిత్యాల్ ఎమ్మెల్యే డాక్టర్.సంజయ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్,ముంజ సత్తయ్య గౌడ్,పూదరి నరేందర్ గౌడ్, రాము గౌడ్,నరేష్ పాల్గొన్నారు.



## గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినుల క్రికెట్ ప్రతిభకు అందరి ప్రశంసలు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-27 వాయిస్ టుడే: క్రికెట్ పోటీలలో సుల్తానాబాద్ గర్ల్స్ హైస్కూల్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయిపద్నాలుగు పదిహేడు సంవత్సరాల బాలబాలికల క్రికెట్ పోటీలలో సుల్తానాబాద్ గర్ల్స్ హైస్కూల్ పాఠశాల విద్యార్థులు పదిహేడు సంవత్సరాల విభాగంలో టీ.వైష్ణవి, సాత్విక, పద్నాలుగు సంవత్సరాల విభాగంలో టీ,దిశాంత్ అత్యంత చక్కటి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి దివాకర్,ఫిజికల్ డైరెక్టర్ జి.వెంకటేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

## మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్ 27: (జడ్చర్ల)నవాబ్ పేట్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పిఎసిఎస్ ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి పంటలకు సరైన మద్దతు ధర లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా వారికి న్యాయమైన ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అంగన్ వాడీల వేతనాలు పెంచాలి

**బీజేపీ అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతాం**
**ఎంపీ లాడ్స్‌తో పిల్లలకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయండి**
**కరీంనగర్ 'పోషణ మాసం' ముగింపు ఉత్సవాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**

కరీంనగర్,అక్టోబర్ 27(వాయిస్ టుడే): తెలంగాణలో పోషణ్ అభియాన్ కార్యక్రమాల అమల్లో కరీంనగర్ సిబ్బంది పనితీరు బాగుందని అభినందనలు.కోవిడ్ మహమ్మారి సమయంలోనూ,అనేక క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు అంగన్ వాడీలు అందించిన సేవలు మరువలేమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.వారి సేవలను గుర్తించడంతోపాటు వేతనాలను కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే తప్పనిసరిగా అంగన్ వాడీలకు వేతనాలను పెంచుతామని చెప్పారు. దేశంలో ఒకప్పుడు చిన్నపిల్లలు పోషకాహార లోపంతో ఇబ్బందులు పడ్డారని, అనేక వ్యాధుల బారిన పడ్డారని చెప్పారు.మోదీ అధికారంలోకి వచ్చాక ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతోపాటు పౌష్టికాహారం అందించేందుకు శ్రీకారం చుట్టడమే కాకుండా విజయవంతంగా పోషణ్ అభియాన్ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందన్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు పేరుతో ఉచితంగా రూ.5 లక్షల వైద్యం అందిస్తోందన్నారు. బస్తీ దవాఖానాలతోపాటు ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్ద ఎత్తున కేంద్రమే నిధులు ఇస్తోందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, సూదులు, దూది సహా అన్ని వస్తువులు కేంద్ర నిధుల ద్వారా కొనుగోలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఆసుపత్రులకు భవనాల నిర్మాణానికి సైతం కేంద్రమే నిధులు ఇస్తోందన్నారు.కరీంనగర్ లోని కళాభవన్ లో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు నిర్వహించిన 'పోషణ మాసం' ముగింపు ఉత్సవాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్యం, పోషణపట్ల అవగాహన కల్పించేందుకు మహిళలు ఏర్పాటు చేసి స్టాళ్లను కేంద్ర మంత్రి సందర్శించారు. చిన్నారులకు పోషణ, ఆరోగ్యంపట్ల అవగాహన కల్పించేందుకు మహిళలు చేతి గ్లౌజ్ తరహాలో తయారు చేసిన ఉత్పత్తులు కేంద్ర మంత్రిని ఆకర్షించాయి. వీటిని ప్రతి ఒక్క పిల్లవాడికి అందేలా చర్యలు తీసుకోవాలని,అవసరమైతే ఎంపీ నిధుల నుండి వాటిని కొనుగోలు చేయించేందుకు సిద్ధమని చెప్పారు.



అట్లాగే గతంలో ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.12 లక్షలు కూడా కేటాయించిన విషయాన్ని గుర్తు చ శారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) అశ్విని, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సహా పలువురు ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ దేశంలో ఒకప్పుడు పోషకాహార లోపంతో మహిళలు,చిన్నారులు అనేక ఇబ్బందులు పడ్డారు. పోషకాహారల లోపంవల్ల జన్మించిన పిల్లలు అనేక వ్యాధులతో నిరంతరం ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఇది గమనించిన ప్రధాని నరేంద్రమోదీ 2018, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మిషన్ సాక్ష్యం అంగన్ వాడీ, పోషణ్ 2.0 అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోషకాహార లోపం, %శ్రీ%ఎదుగుదల లోపించిన,బరువు తక్కువున్న, రక్తహీనత వంటి సమస్యలను నిర్మూలించడానికి ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 21 వేల 960 కోట్ల రూపాయలను కేటాయించారు.విజయవంతంగా ఈ స్కీం అమలవుతోంది.పోషణ ట్రాకర్ యాప్ ద్వారా సుమారు 1 కోటి 50 లక్షల మంది లబ్ధిదారులు ఈ స్కీంతో లబ్ది పొందుతున్నారు.దేశవ్యాప్తంగా పోషణ మాసం కార్యక్రమాలు ద్వారా కోట్ల మందికి అవగాహన పెరిగింది. డిజిటల్ మానిటరింగ్ వల్ల ఆంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడింది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ప్రకారం ఈ కార్యక్రమం అమలైన తరువాత పిల్లల్లో ఎదుగదల లోపాలు చాలా మేరకు తగ్గాయి. రక్తహీనత వ్యాధి రేట్ కూడా చాలా తగ్గింది.తెలంగాణలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో కరీంనగర్ ముందంజలో ఉండటం సంతోషం.ఈ విషయంలో అంగన్ వాడీల సేవలను, అధికారుల సమన్వయంతో పనిచేస్తున్న తీరు అభినందనీయం. చిన్నారులకు అవగాహన కల్పించేందుకు అవసరమైన ఉత్పత్తులు కొనేందుకు ఎంపీ లాడ్స్ నుండి నిధులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నాను.గతంలోనూ రూ.12 లక్షలు ఇచ్చిన సంగతి మరువొద్దు.ప్రజల ఆరోగ్యం,విద్య, ఉన్నతి విషయంలో అధికారులు ఏది కోరినా తన శక్తి మేరకు ఇస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.అంగన్ వాడీల వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి. వారి వేతనాలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా.రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే తప్పనిసరిగా అంగన్ వాడీల వేతనాలను పెంచేలా చర్యలు తీసుకుంటాం అన్నారు.



## మోడల్ స్కూల్లో హెల్త్ క్యాంప్..

**పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేసి పిల్లలకు వడ్డించాలి**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 27: మండల కేంద్రం మోడల్ స్కూల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ఆదేశాలతో బోయిన్పల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మండల వైద్యాధికారి డాక్టర్ రాచమల్ల కార్తీక్ ఆధ్వర్యంలో సోమవారం హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ లో పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. అదేవిధంగా హెల్త్ ఎడ్యుకేషన్ పై, హ్యాండ్ వాష్ టెక్నిక్, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. తదనంతరం మోడల్ స్కూల్ కి అనుబంధంగా ఉన్న బాలికల వసతి గృహాన్ని సందర్శించి పిల్లలకు రోజువారిగా అందించే మెనూ పరిశీలించి, వంట చేసే వారికి పలు సూచనలు చేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేసి పిల్లలకు వడ్డించాలని, ఈగలు,దోమలు ఆహార పదార్థాలు పై వాలకుండా చూసుకోవాలని, వంట చేసే గది ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రఘునాథ్, హెల్త్ అసిస్టెంట్ అశోక్, ఆరోగ్య కార్యకర్త ఉషాదేవి, స్కూల్ ఆరోగ్య కార్యకర్త తిరుమల, ఆశా కార్యకర్త సరళ తదితరులు పాల్గొన్నారు..



## విద్యార్థుల సైకిల్ ర్యాలీ.. పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 27: మండల కేంద్రంలో సోమవారం ఏఎస్ఐ మల్లేశం ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఆనంద్ విద్యానికేతన్ విద్యార్థులతో అంబేద్కర్ చౌరస్తా వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సోమవారం సైకిల్ ర్యాలీ విద్యార్థులచే చేపట్టబడినదని అమర పోలీస్ త్యాగాలను కొనియాడారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లేష్, సిబ్బంది, ఆనంద్ విద్యానికేతన్ కరస్పాండెంట్ ఆనందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మృతిని కుటుంబానికి పరామర్శ

**– దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు**


ఇల్లందకుంట, అక్టోబర్ 27 (వాయిస్ టుడే): గత కొద్దిరోజుల క్రితం మర్రివానిపల్లి గ్రామంలో జిల్లెల్ల మల్లారెడ్డి అనారోగ్యం తో చనిపోగా సోమవారం రోజు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు పరామర్శించి మల్లారెడ్డి కుటుంబాన్ని, వారి కొడుకు జలెందరుకు ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి మనోధైర్య%శీ% కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి ధర్మకర్త పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి , గోపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వీరారెడ్డి, రాజీ రెడ్డి,భూంరెడ్డి మైనారిటీ నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్**

**ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన.. అధికారులు నాయకులు**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 27: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అన్నారు.మండలంలోని దుంద్రపల్లి, అనంతపల్లి, మల్కాపూర్, స్తంభంపల్లి, రత్నంపేట ,దేశ యిపల్లి గ్రామాలలో సోమవారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించరు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని దళారులకు అమ్మవద్దని ఈ సందర్భంగా సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో జయశీల,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, నాయకులు ఏనుగుల కనకయ్య, కొమ్మనబోయిన సువిన్ యాదవ్, బోయిని పరశురాములు పాల్గొన్నారు.



## బైక్ ప్రమాదంలో యువకుడి మృతి



కరీంనగర్ రూరల్,అక్టోబర్ 27(వాయిస్ టుడే): కొత్తపల్లి మండలం నాగులమల్యాల గ్రామానికి చెందిన చేపూరి సతీష్ బైక్ ప్రమాదంలో మరణించాడు.బావుపేట గ్రామశివారులో బైక్ అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టుకు బలంగా గుద్దుకొని అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు.కొత్తపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## బీసీ రాజ్యాధికారంపై విషం చిమ్మిన ఆంధ్రజ్యోతి

**పత్రికలను దగ్ధం చేసిన టీఆర్పీ శ్రేణులు**



కరీంనగర్,అక్టోబర్ 27(వాయిస్ టుడే): తెలంగాణలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఒకే తాటిపైకి వచ్చి బీసీల రాజ్యాధికారంకోసం కృషి చేస్తున్న వేళ, ఆ ఉద్యమంపై విషం చిమ్ముతున్న ఆంధ్రజ్యోతి పత్రిక అధినేత వేమూరి రాధాకృష్ణను తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా తీవ్రంగా ఖండించారు.టీఆర్పీ పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆదేశాలతో కరీంనగర్ గీతాభవన్ సర్కిల్ వద్ద టీఆర్పీ నాయకులు,కార్యకర్తలు కలిసి ఆంధ్రజ్యోతి పత్రికలను దహనం చేసి ఆందోళన తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ.. బీసీల ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించడానికి, బహుజన ప్రజలను విడగొట్టడానికి, అన్నదమ్ముల్లా,అక్కచెల్లమ్మల్లా కలిసి చేస్తున్న ఈ మహా ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి రాధాకృష్ణ తప్పుడు కథనాలతో కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి లేదా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడి మెప్పుకోసం కమ్మ, రెడ్డి సామాజిక వర్గాల తొత్తుగా మారి బీసీలపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఆంధ్రజ్యోతి తప్పుడు వార్తలకు బీసీ సమాజానికి రాధకృష్ణ వెంటనే క్షమాపణ చెప్పాలని,లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.బీసీల ఉద్యమం ఆపలేరని బహుజన శక్తి ముందుకు సాగుతుందని, ఆంధ్రజ్యోతి కుట్రలు మట్టుపెడతాయిని వారు దృఢంగా తెలిపారు.

## గంగాధరలోని ఓ పాఠశాలలో అటెండర్ యాకుబ్ భాష నిర్వాకం

**టాయిలెట్లలో కెమెరాలు పెట్టి లైంగిక వేధింపులకు పాల్పడ్డ వైనం**

గంగాధర,అక్టోబర్ 27(వాయిస్ టుడే): గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో యాకుబ్ అనే అటెండర్ బాలికల బాత్రూమ్ లలో కెమరా పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని,అటెండర్ వేధింపులు భరించలేక విద్యార్థులు తల్లిదండ్రులకు చెప్పి భోరున విలపించారు.విషయం తెలియగానే స్థానిక బీజేపీ నేతలు నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన నిర్వహించి, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ రూరల్ ఏసీపీతో మాట్లాడి నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని సూచించారు.పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితుడి వద్దనున్న వీడియోలను స్వాధీనం చేసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.ఆందోళనలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.




## ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవెల్లి వెంకట స్వామి పుట్టినరోజు వేడుకలు

**రక్తదానం చేసిన పలువురు కార్యకర్తలు, విద్యార్థులు**

కరీంనగర్,అక్టోబర్ 27(వాయిస్ టుడే): ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవెల్లి వెంకట స్వామి పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో నగరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంచిర్యాల చౌరస్తాలోని లైఫ్ కేర్ రక్తదాన శిబిరంలో ఇమ్రాన్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ విద్యార్థి యువ నాయకునిగా ఎన్ఎస్యుఐ లో రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగుతున్న వెంకట స్వామి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరియు వారి హక్కుల కోసం నిరంతరం కష్టపడుతూనే ఉన్నారని,ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంలో ఎన్ ఎస్ యు ఐ తరపున బరిలో నిలువనున్న కార్యకర్తలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించి రాజకీయాల్లో ప్రోత్సహించే ప్రయత్నం చేయడం అభినందనీయమని, ఇలాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ఉంటారని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ఆలోచనలను అందిపుచ్చుకున్న వెంకటస్వామి లోక్ సభ ప్రతిపక్షనేత యువ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఎస్ యుఐ విభాగాన్ని బలోపేతం చేయడంతో పాటు యువతకు విద్యార్థులకు అండదండగా ఉంటున్నారని అలాంటి నాయకులు మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని వారు ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ నాయకులు ఫైజాన్ షా ఖాన్, సాయికుమార్, విక్రమ్, అయాన్ ఉద్దీన్,రిషి, ప్రిన్స్, ప్రానిక్, అక్మల్, హమీద్ పాల్గొన్నారు.

## పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ఏ 4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా**




కరీంనగర్,అక్టోబర్ 27 (వాయిస్ టుడే): మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు.జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా ప్రక్రియ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను గీత కార్మికులకు 17,ఎస్సీలకు 9 రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు.సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టి దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించారు.మొత్తం 2,730 దరఖాస్తులు వచ్చాయి.డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలుకొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి వి. శ్రీనివాస రావు, ఎక్సైజ్ సీఐలు,ఎస్ ఐ లు పాల్గొన్నారు.